# జనవాహిని





గుంటూరు కారం సినిమా

8న

నుంచి లిరికల్ మసాలా బిర్యానీ పాట



ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -39 - ఆదివారం 5-10-2023 | పేజీలు -4. | వెల రూ.2/-


# జానారెడ్డికి కూడా సీఎం పదవిపై మోజు పడ్డారు

## కాంగ్రెస్‌లో సిఎం అభ్యర్థులు ఎక్కువే అంటే కెటిఆర్ ఎద్దేవా

హైదరాబాద్,నవంబర్4:జనవాహిని రాష్ట్రంలో ఎవరికి వారే ముఖ్యమంత్రులం అవుతామని ప్రకటించుకుంటున్నారు.. చివరకు ఎన్నికల పోటీలో లేని జానారెడ్డి కూడా ముఖ్యమంత్రి కావాలనే కోరిక ఉందని మంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారు. పదవులు వెతుక్కుంటూ వస్తాయని అంటున్నారు. కానీ సీఎం కుర్చీ ఖాళీ లేదు.. మా నాయకుడు కేసీఆర్ ఉన్నడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

సీఎంగా కేసీఆరే ఉంటడు అనే మాట గట్టిగా మనందరం కూడా చెప్పాలి. మన మీద ఈ పక్క రాష్ట్రం నాయకుల దాడి ఏంది..? నాకు అర్థం కాదు. ఓ డీకే శివకుమార్, ఇంకెవడో సిద్ధరామయ్య వీళ్లందరూ మనకు అవసరమా..? మన నాయకుడు మనకు ఉండగా, వీళ్లందరు ఎందుకు బయటోళ్లు అని కేటీఆర్ నిలదీశారు.

ఈ సన్నాసులు మనకు అవసరమా..? బెంగళూరు, గుజరాత్ నాయకులు మనకు అవసరమా..? ఇక్కడ ఉండే సమస్యలను పరిష్కారం చేయలేని దద్దమ్మలు.. బీ ఫామ్స్ కోసం ఢిల్లీ పోయేటోళ్లు. టికెట్ల కోసం ఢిల్లీలో తిరిగే దద్దమ్మలు మనకు ఏం న్యాయం చేస్తరు ఆలోచించండి. రేపటి రోజున కాంగ్రెసోడు, బీజేపోడు నిర్ణయం తీసుకోవాలంటే వారికి నిర్ణయాధికారం ఉండదు. మోదీ, రాహుల్ చెప్పినట్లు వింటరు. అలాంటి సన్నాసులను మళ్లీ ఒక్కసారి నెత్తిన పెట్టుకుని మళ్లీ ఆగమైదామా.. వాస్తవాలు ఏందో ఆలోచించాలి అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ కరెంట్ సమస్యను పరిష్కరించలేకపోయింది.









# లిక్కర్ స్కామ్‌లో కవిత తప్పించుకోలేరు

- ఈ కేసులో ఎవ్వరినీ వదిలేది లేదు
- తెలంగాణలో నిరుద్యోగులను మోసం చేసిన కెసిఆర్
- కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్య

హైదరాబాద్,నవంబర్‌జనవాహిని

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తప్పు చేసిన వారెవరూ తప్పించుకోలేరని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. లిక్కర్ స్కామ్ ప్రతి ఒక్కరి నంబర్ వస్తుందని కవితను ఉద్దేశించి అన్నారు. లిక్కర్ కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎంగా ఉన్న మనీష్ సిసోడియానే విడిచిపెట్టలేదని గుర్తు చేశారు. కవితను ఎలా విడిచిపెడతామంటూ ఆయన ప్రశ్నించారు. కవిత పేరు ఢిల్లీ లిక్కర్ కేసులో ఉందన్నారు. హైదరాబాద్‌లో ఎన్నకిల ప్రచారం కోసం వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ మంచి చేస్తారని అనుకుంటే ఆయన కూడా నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. 10 ఏళ్ల తర్వాత ఇప్పుడు పార్టీ పేరు మార్చి దేశ రాజకీయాల్లోచక్రం తిప్పాలని కేసీఆర్ భావిస్తున్నారన్నారు. జాతీయ రాజకీయాలు కేసీఆర్ చేద్దామనుకుంటే.. లిక్కర్ కేసులో కవిత జాతీయ స్థాయి వార్తల్లో నిలిచారంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఎంత తిన్నా సరిపోలేదని బిడ్డను ఢిల్లీకి పంపాడు కేసీఆర్ అంటూ కేంద్రమంత్రి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ మొదట బయట పడినప్పుడు అనురాగ్ ఠాకూర్..


- మిగతా 2లో పేజీలో


# కాలుష్య భూతం

## టెక్ కంపెనీల కీలక చర్యలు

- ఢిల్లీలో వాయు నాణ్యత సూచి(ఏక్యూఐ) 151
- నిర్దేశిత పరిమితి కంటే 6.3 రెట్లు ఎక్కువ
- వర్క్ ఫ్రం హోం, ఎయిర్ ప్యూరిఫైయర్లు : కంపెనీ కీలక సూచనలు



ఢిలీ జనవాహిని ,దేశ రాజధాని నగరం ఢిల్లీ కాలుష్య కాసారంలో చిక్కి విలవిల్లాడుతోంది.మితిమీరిన కాలుష్యంతో గాలి నాణ్యత రోజు రోజుకు క్షీణిస్తోంది. శుక్రవారం సాయంత్రానికి మరింత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. వాయు నాణ్యత సూచి(ఏక్యూఐ) 151కి చేరింది. ఇది చాలా అనారోగ్యకరమైందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన పరిమితి కంటే 6.3 రెట్లు ఎక్కువ అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇ?ప్పటికే నగరాన్ని పొగమంచు కప్పేయడంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు.ఈ సందర్భంగా పలు టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను ఇంటి నుంచే పనిచేయాలని కోరినట్టు తెలుస్తోంది. దట్టమైన విషపూరిత పొగమంచు కప్పివేయడంతో శ్వాసకోశ , హృదయ సంబంధిత సమస్యలకు కారణమ వుతుందన్న ఆందోళన నేపథ్యంలో ఇంటి నుండి పని చేయడం, ప్రాంగణంలో ఎయిర్ ప్యూరిఫైయర్‌లు, ఆన్‌లైన్‌లో వైద్య సలహాలు లాంటి




2లో


నేపాల్‌ను కుదిపేసిన

## భూకంపం

- జాజర్ కోట్-రుకుమ్‌లో భారీ విధ్వంసం
- మేయర్ సహా 154 మంది మృతి

## మరో ఐదేళ్లు రేషన్ ఉచితమే

- ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగిస్తాం
- ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ




2లో


# బిఆర్ఎస్ ప్రభుత్వంలో అరుదైన సమతుల్యత

- దేశంలోనే మోడల్ తెలంగాణగా రాష్ట్రం పరుగులు
- మొదట్లో అపోహలు, అనుమానాలు ఉండేవి
- వాటిని పటాపంచాలు చేసిన ధీటైన నాయకుడు సిఎం కెసిఆర్
- తెలంగాణ న్యాయవాదుల సమ్మేళనంలో మంత్రి కెటిఆర్



హైదరాబాద్, నవంబర్4జనవాహిని

తెలంగాణ మోడల్ దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని, కేసీఆర్ సర్కార్‌లో అరుదైన సమతుల్యత కనబడుతుందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ జలవిహార్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ న్యాయవాదుల సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డ నాడు.. ఆర్థిక పరిస్థితి ఏందో అని కొన్ని వర్గాల్లో ఆందోళన ఉండేది. అపోహాలు, అనుమానాలు, ఉండేవి. నాటి పరిస్థితి, నేటి పరిస్థితి ఎలా ఉందో మీ అందరూ చూస్తున్నారు. హైదరాబాద్ మహానగరం ఎలా మారిందో మీ అందరికీ తెలుసు. కరెంట్, సాగు,తాగు నీటి పరిస్థితులును గుర్తు చేసుకోండి. ఈ మూడింటిని అధిగమించాం. వైద్యం, విద్యాసంస్థలు ఇలా చెబుతూ పోతే.. ప్రతి రంగంలో గణనీయమైన గుణాత్మకమైన మార్పు వచ్చింది.

మన తలసరి ఆదాయం తెలంగాణ ఏర్పడ్డప్పుడు లక్షా 14 వేలు ఉండే. ఇప్పుడు 3 లక్షల 17 వేలకు చేరింది. మీకు పరిపాలన చేయడం వచ్చా..? అని వెక్కరించిన వారికి కంగు తినిపిస్తూ మన రాష్ట్రం అభివృద్ధిలో అగ్రభాగాన ఉంది.


మిగతా 2లో


# చంద్రబాబు దొరికిన దొంగ

- మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నాడు..!
- సామాజిక యాత్రకు ఎన్నికలతో సంబంధం లేదు
- సామాజిక విప్లవానికి ప్రతీక ఈ యాత్ర
- మంత్రి మేరుగ నాగార్జున



అమరావతి,నవంబర్4 జనవాహిని

సామాజిక సాధికార బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది అని మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. సామాజిక యాత్రకు ఎన్నికలతో సంబంధం లేదు.. సామాజిక విప్లవానికి ప్రతీక ఈ యాత్ర అని ఆయన పేర్కొన్నారు. వెనుక బడిన కులాలను అక్కున చేర్చుకున్న ముఖ్యమంత్రి ఆలోచన ఈ యాత్ర.. వెనుక బడిన కులాలను తక్కువ చేసి మాట్లాడే చంద్రబాబు కాలంలో అనేక కులాలను వెలి వేసిన పరిస్థితి ఉండేది.. కానీ అలాంటి వెనుక బడిన కులాలను,
వర్గాలను రాజ్యాధికారం వైపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నడిపిస్తున్నారని మంత్రి మేరుగ నాగార్జున చెప్పుకొచ్చారు. కులం, మతం కాదు.. అణగారిన వర్గాలను పైకి తీసుకురావడమే సామాజిక సాధికారత బస్సు యాత్ర చేస్తున్నామని మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు.
అణగారిన వర్గాలకు రెండున్నర లక్షల కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ అధినేత సీఎం జగన్.. అంబేడ్కర్ బావాజాలంతో పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్.. చంద్రబాబు దొరికిన దొంగ.. మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తున్నాడు అని ఆయన మండిపడ్డారు.

# బాణసంచ నిల్వలు, అమ్మకాలపై గట్టి నిఘా

## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు..

## సీజ్ చేయడంతో పాటు కేసుల నమోదు: కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విజయవాడ,నవంబర్4: బాణసంచ నిల్వలు, అమ్మకాలపై అధికారులు నిరంతరం నిఘా నిర్వహించి.. అక్రమ నిల్వలు, అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు.ఈ నెల 12వ తేదీన దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచ నిల్వలు, అమ్మకాలపై పర్యవేక్షణకు శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు బాణసంచాను కొనుగోలు చేసుకునేందుకు సమగ్ర తనిఖీలు అనంతరం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాత్కాలిక బాణసంచ విక్రయ దుకాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో జాయింట్ ఇన్‌స్పెక్షన్ బృందాలు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు.విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మాకినేని బసవపున్నయ్య స్టేడియం, లేబర్ కాలనీ గ్రౌండ్‌ల్లో దుకాణాల ఏర్పాటుకు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతు దన్నారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల నివేదికలకు అనుగుణంగా ప్రాంతాలను గుర్తించాలన్నారు. బాణసంచ విక్రయించేందుకు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందుగానే దుకాణదారులు తప్పనిస రిగా లైసెన్సు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అనుమతి లేకుండా బాణసంచను నిల్వ ఉంచి, అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గతేడాది జింఖానా మైదానంలో బాణసంచ విక్రయాలు నిర్వహించిన ప్రాంగణంలో భద్రతాపరమైన లోపాల వల్ల అగ్నిప్రమాదం సంభవించి, ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా



పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. బాణసంచ విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడంతో పాటు అగ్రిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్రి మాపక అధికారులను ఆదేశించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరక్కుండా ముందుగానే విద్యుత్ అధికారులు తనిఖీలను నిర్వహించాలన్నారు. ఏకసభ్య విచారణ కమిటీ చేసిన 23 సిఫార్సులను కచ్చితంగా పాటించేలా చూడాలని ఆదేశించారు. దుకాణానికి దుకాణా నికి మధ్య 3 మీ. దూరం ఉండేవి ధంగా చూడటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా చూడాలన్నారు. రెసిడెన్షియల్ ఏరియాకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతి వ్వాలని స్పష్టం చేశారు. ఒక క్లస్టర్‌లో 50కి మించి దుకాణాలకు అనుమతివ్వకూడదన్నారు. జన సంచారం లేని సమయ ంలో మాత్రమే బాణసంచా లోడింగ్, అన్‌లోడింగ్ జరిగేలా చూడాలన్నారు. అనుమ తులకు మించి దుకాణం వద్ద అధిక స్టాక్ లేకుండా చూడాలని.. ఈ మొత్తం విషయాలపై దుకాణ దా రులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి దుకాణం వద్ద డ్రమ్ములతో నీరు,
నీరు, ఇసుక నింపిన బకెట్లు వంటివి ఉంచేలా చూడాల న్నారు. దుకాణ క్లస్టర్ల వద్ద అగ్నిమాపక, పోలీస్ పోస్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వ రరావు, నందిగామ ఆర్‌డీవో పి.సాయిబాబు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, జిల్లా అగ్నిమా పక అధికారి ఏవీ శంకరరావు, డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, మునిసిపల్, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాలుష్య భూతం

## టెక్ కంపెనీల కీలక చర్యలు

(మొదటి పేజి (తరువాయి)

అనేక చర్యలు చేపట్టినట్టు ఎకనామిక్ టైమ్స్ నివేదించింది. డెలాయిట్, కేపీఎంజీ, పానసోనిక్, బిగ్ బాస్కెట్, బ్లూ స్మార్ట్, %గ్వజ్ూశీ , జ×జూూ ఎ=% సర్వీసెస్‌తో సహా డజనుకు పైగా కంపెనీలు ఈ మేరకు ఆదేశించినట్టు తెలుస్తోంది.ఉద్యోగులు ఇంటి నుండి పని చేయవచ్చని డెలాయిట్ తెలిపింది. అనారోగ్యంగా ఉన్న ఉద్యోగులు వెల్ బీయింగ్ డే ఆఫ్ ఆఫర్ చేసినట్టు పేర్కొంది. రైడ్-షేరింగ్ కంపెనీ బ్లూస్మార్ట్ పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహించేలా ఉద్యోగులకు సబ్సిడీ అందిస్తోంది. అలాగే ఉద్యోగులు ఎవరికైనా అనారోగ్యంగా అనిపిస్తే రిమోట్‌గా పని చేయవచ్చని పానసోనిక్ తన సిబ్బందికి తెలిపింది. దీంతోపాటు మాస్కులు ధరించడం, హైడ్రేటెడ్‌గా ఉండటం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని సేల్స్ టీమ్‌కు సూచించినట్లు నివేదిక తెలిపింది. క్విక్ కామర్స్ స్టార్టప్ %గ్వజ్ూశీ% తన రైడర్‌లకు %చీ%95 మాస్కులను అందించింది. ఆన్-కాల్ మెడికల్ సపోర్టును అందిస్తోంది.
అయితే ప్రస్తుత పరిస్థితికి సంస్థ నిర్దిష్ట చర్యలను అమలు చేయలేదని, అవసరమైతే ఉద్యోగులు విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్టు మేక్‌మైట్రిప్ చీఫ్ హెచ్‌ఆర్ శివరాజ్ శ్రీవాస్తవ తెలిపారు.కాగా జాతీయ రాజధాని ప్రాంతంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఢిల్లీలో పలు ఆంక్షలు అమలు చేస్తున్నారు. ప్రధానంగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (%ూాఱ×%) 500 మార్కును అధిగమించడంతో ప్రాథమిక పాఠశాలలను మూసివేశారు. నిర్మాణ పనులపై ఆంక్షలు విధించారు. లైట్ కమర్షియల్ వాహనాలు, డీజిల్ ట్రక్కుల రాకపోకలను నిషేధించారు. భవన నిర్మాణ పనులను, కూల్చివేతలను నిషేధిస్తున్నట్లు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అత్యసరం సమావేశాన్ని నిర్వహించిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పలు కీలక చర్యల్ని చేపట్టిన సంగతి తెలిసిందే.

# బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో అరుదైన సమతుల్యత

(మొదటి పేజి తరువాయి)

ఈ విషయాన్ని స్వయంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే ప్రకటించిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ నమూనా అంటే సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య మోడల్. పదాలు బాగున్నాయిని వాడటం లేదు. తెలంగాణలో జరుగుతున్న సమ తుల్య మోడల్ ఎక్కడా లేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనకు ఒక ఇమేజ్ ఉండేది. ప్రో బిజినెస్, ప్రో ఐటీ, ప్రో అర్బన్ ఇమేజ్ ఉండేది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వచ్చిన తర్వాత ఆయన ఒక ఇమేజ్ కోసం తాపత్రయ పడ్డారు. ప్రో పూర్, ప్రో రూరల్, ప్రో అగ్రికల్చర్ అన్నారు. కానీ ఇవాళ కేసీఆర్ సర్కార్‌లో అరుదైన సమతుల్యత కనబడుతుంది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నాయి. మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నులకు పండించే స్థాయికి ఎదిగాం. అన్నపూర్ణగా మారింది తెలం గాణ. 2014లో ఐటీ ఎగుమతులు 56 వేల కోట్లు ఉండే. అక్కడి నుంచి 2 లక్షల 41 వేల కోట్లకు పెరిగింది.

హైదరాబాద్, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో ఐటీని విస్తరించాం. ఐటీ ఉద్యోగుల సంఖ్య తెలంగాణలో 10 లక్షలకు చేరుకుంది. ఒక వైపు వ్యవసాయం, మరో వైపు ఐటీని అభివృద్ధి చేశాం. పరిశ్రమలు పెరుగుత న్నాయి. పర్యావరణం పెరుగుతుంది. హరితహారం ద్వారా 7.7 శాతం గ్రీన్ కవర్‌ను పెంచాం. గ్రీన్ బడ్జెట్ పెట్టి, చట్టాలు చేసి చెట్లు కాపాడాలని ఆదేశించాం. ఉద్యోగాలు పోతాయని హెచ్చరించాం. భవిష్యత్ తరాల కోసం హరితాన్ని పెంచే ప్రయత్నం చేశాం.

పర్యావరణ హితంగా ఉండే పరిశ్రమలను ఎంకరేజ్ చేశాం. 24 వేల పరిశ్రమలు వచ్చాయి. లక్షల ఉద్యోగాలు కల్పించాం. ఆ విధంగా రూరల్ డెవలప్‌మెంట్, అర్బన్ డెవలప్ మెంట్, వ్యవసాయం, ఐటీ, వెల్ఫేర్.. ఈ అరుదైన సమతుల్యత కనబడేది మన తెలంగాణలోనే మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పుప్పాల్‌గూడలో ఇద్దరు మృతి

నార్సింగి, నవంబర్4 నగరంలోని పుప్పాల్‌గూడలో విషాదం నెలకొంది. ఓ నిర్మాణ సంస్థలో ఇద్దరు యువకులు మృతిచెందారు. రెడీమిక్స్ ప్లాంట్ మిక్సర్‌లో మృతదేహాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. రెడీ మిక్స్ మిక్సర్ క్లీనింగ్ చేస్తుండగా ఆపరేటర్ ఒక్కసారిగా మిషన్ ఆన్ చేశాడు. దీంతో ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు రెడీ మిక్స్ మిక్సర్‌లోపడి మృతిచెందినట్లు సమాచారం. యువకులు మృతిచెందడంలో విషయం తెలుసుకున్న బంధువులు వారు పనిచేసే ప్రాంతానికి వచ్చి వాగ్వాదానికి దిగారు. అక్కడ ఉన్న ఫర్నీచర్ ధ్వంసం చేసి అద్దాలు పగలగొట్టారు. నార్సింగీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# మరో ఐదేళ్లు రేషన్ ఉచితమే

న్యూఢిల్లీ,నవంబర్4 కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ పేదలకు మరోసారి గుడ్ న్యూస్ చెప్పింది. కేంద్రం అందిస్తున్న ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. దీని ద్వారా 80 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతారని, అన్ని వర్గాలకు ఉచిత బియ్యం అందుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించారు. ఎన్నికల సందర్భంగా జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఆర్థిక లాభాలకు ప్రాధాన్యత ఇస్తోందని.. తరచూ అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆరోపించారు. "కాంగ్రెస్ ఆత్మగౌరవం %--% ఆత్మవిశ్వాసం గల పేదలను ద్వేషిస్తుంది. పేదలు ఎల్లప్పుడూ తన ముందు నిలబడి వేడుకోవాలని కోరుకుంటుంది. కాబట్టి అది పేదలను, పేదల్లానే ఉంచాలని కోరుకుంటుంది. కాబట్టి, ఇక్కడ అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం చేసే ప్రతి పనిని ఆపడానికి తన శక్తిని ఉపయోగిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.. గత ఐదేళ్లుగా కాంగ్రెస్ చేస్తున్న అన్యాయం.. అవినీతిని మీరు సహించారు. నన్ను నమ్మండి, కేవలం 30 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఆ తర్వాత మీరు ఈ సమస్య నుంచి విముక్తి పొందుతారు" అంటూ ప్రధానమంత్రి మోదీ హామీనిచ్చారు. అంతేకాకుండా, ప్రధానమంత్రి మొత్తం సమాజాన్ని కాంగ్రెస్ దుర్వినియోగం చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. తాను దుర్వినియోగాలకు భయపడనని.. అందరి అభ్యున్నతే లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ను ఓడించి బీజేపీని గెలిపించాలని ప్రధాని మోదీ కోరారు. కాగా.. ప్రధాని మోదీ ప్రకటనలు రాజకీయ వేడిపుట్టించాయి. ఎన్నికలకు ముందు ఇప్పటికే భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇదిలాఉంటే.. ఛత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడతలో 20 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 7న, రెండో విడతలో మిగతా 70 స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరగనుంది. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ నెలకొంది.

## నేపాల్‌ను కుదిపేసిన భూకంపం

(మొదటి పేజి (తరువాయి)

నేపాల్ ,నవంబర్4: నేపాల్ చిగురుటాకులా వణికిపోయింది. భారీ భూకంపం సంభవించడంతో పెద్దఎత్తున ప్రాణనష్టం సంభవించింది. వందలాది మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. పశ్చిమ నేపాల్‌ను తాకిన ఈ బలమైన భూకంపంలో నల్గాడ్ మునిసిపాలిటీ డిప్యూటీ మేయర్‌తో సహా 154 మంది మరణించారు. జాజర్‌కోట్, వెస్ట్రన్ రుకుమ్‌లు భారీ నష్టాన్ని చవి చూశాయి.

నేపాల్‌లో సంభవించిన పెను భూకంపం.. పలువురిని పొట్టనబెట్టుకుంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కుప్పకూలిన భవనాల శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారు. ఫలితంగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను కొనసాగుతున్నాయి. అర్ధరాత్రి సమయం కావడంతో చాలా మంది ఆ సమయంలో నిద్రలో ఉన్నారు. అందుకే ప్రాణనష్టం ఎక్కువ ఉండవచ్చని తెలుస్తోంది. గాయపడినవారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలిస్తున్నారు..భూకంపంపై నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భూకంప ప్రకంపనలు వచ్చిన వెంటనే ప్రజలు ఇళ్ల నుంచి ఒక్కసారిగా బయటకు వచ్చి రోడ్డుపైకి చేరుకున్నారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. జాజర్‌కోట్‌లో అత్యధిక నష్టం వాటిల్లిందని జాజర్‌కోట్ జిల్లా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంతోష్ రోకా తెలిపారు. మృతుల్లో నల్‌గఢ్ మునిసిపాలిటీ డిప్యూటీ మేయర్ సరితా సింగ్ కూడా ఉన్నారని రోకా తెలిపారు. నేపాల్‌లో విపత్తు కారణంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు స్థానికులు చేరుకున్నారు. భూకంప కేంద్రం జాజర్‌కోట్‌లో 92 మంది మరణించారు.
పశ్చిమ రుకుమ్‌లో కూడా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అక్కడ 62 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.నేపాల్‌లోని జాజర్‌కోట్ జిల్లాలోని భేరి, నల్‌గాడ్, కుషే,
బెర్‌కోట్, ఛేదాగఢ్‌లో భూకంపం సంభవించింది, ఎటు చూసినా విధ్వంసం దర్శనం ఇస్తుంది. బాధిత ప్రజలను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగమంతా సహాయక చర్యలకు శ్రీకారం చుట్టింది. అయితే నేపాల్‌తో పాటు ఢిల్లీ-ఎన్సీఆర్‌లోనూ భూప్రకంపనలు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్, బిహార్‌లల్లోని అనేక జిల్లాల్లో భూమి ప్రకంపించింది. స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గరయ్యారు.

## లక్ష కోట్లు అప్పులు చేసిన నిర్మించిన కాళేశ్వరం అంధకారంలా మారింది - కిషన్‌రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి, నవంబర్4: లక్ష కోట్ల అప్పులు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్ అంధకారంగా మారిందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శనివారం కుంగిన మేడిగడ్డ డ్యామ్‌ను బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, ఎంపీ లక్షణ్ పరిశీలించారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యత, నిర్మాణ లోపంతో మేడిగడ్డ బ్యారేజ్‌కు పగుళ్ల ఏర్పడి దెబ్బతిందని తెలిపారు. ఈ ఘటన తెలియడంతోనే కేంద్ర జలశక్తి నిపుణులకు లేఖ రాయడం జరిగిందని.. జాతీయ డ్యాం సేఫ్టీ అధికారులు వచ్చి చాలా తీవ్రమైన అంశాలు అందులో పొందుపరి చారని ఆయన చెప్పారు. అన్నారం బ్యారేజీ కింద పియర్స్ నుంచి వాటర్ నాణ్యత లోపం వల్లే వృధాగాపోతోందన్నారు. ప్రాజెక్టులో ఒక్క టీఎంసీ నీరు కూడా నిల్వలేదన్నారు. వేలకోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు, ఇంజనీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని.. ప్రాజెక్టు నిర్మాణం శాస్త్రీయబద్ధంగా లేదన్నారు. సీఎం కేసీఆర్ ఇంజనీరుగా అవతారమెత్తి, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించడంతో ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ప్రాజెక్టు గుదిబండగా మారిందన్నారు. రైతులకు ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఉపయోగం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి సీబీఐ దర్యాప్తుకు అంగీకరించా లన్నారు. లక్షల కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు 20 అంశాలపైన డాటా అడిగితే రాష్ట్ర ప్రభుత్వం 11 అంశాలపైనే నివేదిక ఇచ్చిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## తుమ్మలను నన్ను ఓడించటానికి డబ్బులు సంచులు పంపారు : పొంగులేటి

ఖమ్మం,నవంబర్4 తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక ల్లో ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావును, నన్ను ఓడించడానికి సీఎం కేసీఆర్ డబ్బు కట్టలు పంపారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నేలకొండపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ..."ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం, పాలేరుకు ఎంత డబ్బయిన పంపి మమ్మల్ని ఓడించాలని చూస్తున్నాడు. డబ్బొక్కటే ఈ ఎన్నికల్లో రాజకీయం చేయదు. బీఆర్ఎస్ నేతల అహంకారనికి, అధికార మదానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పులిస్టాఫ్ పెట్టే టైమ్ వచ్చింది. గతంలో మనం గెలిపించిన ఎమ్మెల్యేనే అని మెతక వైఖరి అవలంభిస్తే మిమ్మల్ని అవతలి వారిగానే చూస్తారు. కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయండి మీకు అండగా మేముంటం. ముప్పై రోజుల పాటు కష్టపడండి. ఆ తర్వాత మీ కష్టాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటాం" అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## జానారెడ్డికి కూడా సిఎం పదవిపై మోజు పడ్డారు

(మొదటి పేజి (తరువాయి)

వ్యవసాయాన్ని, పరిశ్రమలను నాశనం చేసింది. మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయింది. పదవులు తప్ప ప్రజలను పట్టించుకున్నది లేదు. కొద్దిగా ఏమైతదిలే అంటే మొదటికే మోసం వస్తది ఆలోచించండి. రాష్ట్రంలో గత పదేండ్ల నుంచి కరువు లేదు.. కర్ఫ్యూ లేదు. హిందూ ముస్లిం పంచాయితీ లేదు. ఆంధ్రా తెలంగాణ పంచాయితీ లేదు. కులాల పంచాయితీ లేదు.. కుంపట్లు లేవు.




భారతదేశంలో ఏం జరుగుతుందో చూడండి. పార్లమెంట్‌లో ఓ ముస్లిం ఎంపీని పట్టుకుని నువ్వు ముస్లిం, ఉగ్రవాదివి అని బీజేపీ వాళ్లు మాట్లాడుతున్నారు. అలాంటి దిక్కుమాలిన పరిస్థితి మన రాష్ట్రంలో లేదు. కులం, మతం పేరుతో మన దగ్గర దూషించుకోవడం లేదు. కేసీఆర్ లాంటి నాయకుడు ఈ దేశంలో ఎక్కడా లేదు. స్థిరమైన నాయకుడు, సుస్థిరమైన ప్రభుత్వం ఉంటేనే మన నగరం బాగుంటది. మన బతుకులు బాగుంటాయి. ఎవరికి అంటే వారికి అధికారం ఇస్తే మన నగరం, బతుకులు ఆగమవుతాయి అని కేటీఆర్ సూచించారు.

## లిక్కర్ స్కామ్‌లో కవిత తప్పించుకోలేరు

(మొదటి పేజి (తరువాయి)

ఎక్కువగా మీడియా ముందుకు వచ్చి మాట్లాడేవారు. దర్యాప్తు సంస్థల కన్నా ముందుగా అనురాగ్ ఠాకూరే ఎవరు ఎప్పుడు అరెస్టవుతారు... ఎవరు ఎలా అవినీతికి పాల్పడ్డారో చెబుతూ ఉండేవారు. దర్యాప్తు చేస్తున్న సీబీఐ, ఈడీ నా లేకపోతే బీజేపీనా అనే విమర్శలు వచ్చిన తర్వాత వెనక్కి తగ్గారు. సౌత్ లాబీ నుంచి కవిత కీలక పాత్ర పోషించారని దర్యాప్తు సంస్థలు తేల్చాయి. చార్జిషీట్లు దాఖలు చేశాయి. మిగతా నిందితులు అందర్నీ అరెస్టు చేశారు. వారిలో దాదాపు అందరూ అప్రూవర్లుగా మారారు. ఒక్క కవిత మాత్రమే నిందితురాలిగా ఉన్నారు. ఆమె తనపై విచారణ జరగకుండా.. ఈడీ విచారణకు పిలవకుండా.. సుప్రీంకోర్టుకు వెళ్లి రెండు నెలల పాటు రిలీఫ్ తెచ్చుకున్నారు. దీంతో ప్రస్తుతం ఈ కేసు విచారణ ఆగింది. నవంబర్ నెలలోనే కవిత పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది.
ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరవింద్ కేజీవ్రాల్ పేరు కూడా తెరపైకి వచ్చింది. ఆయనకు ఇటీవల ఈడీ సమన్లు జారీ చేసింది. కానీ కేజీవ్రాల్ విచారణకుహాజరు కాలేదు. హాజరు అయితే అరెస్టు చేస్తారన్న ఉద్దేశంతో ఆయన హాజరు కాలేదని చెబుతున్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నానని.. అది తప్పుడు కేసు అని ఈడీకి లేఖ రాసి వెళ్లిపోయారు. ఇప్పుడు ఈడీ ఈ కేసులో ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో అనురాగ్ ఠాకూర్.. కవితనూ వదిలేది లేదని హెచ్చరికలు జారీ చేయడం రాజకీయవర్గాల్లో కొత్త చర్చకు కారణం అవుతోంది.

# మధ్యప్రదేశ్ అసెంబ్లీలో అంతకంతకు తగ్గుతూ వస్తున్న ముస్లింల ప్రాతినిధ్యం

భోపాల్, నవంబర్ 4 మధ్యప్రదేశ్ అసెంబ్ల ఎన్నికల్లో ముస్లిం ఓటర్లను రెండు ప్రధాన పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయా అంటే అవుననే సమాధానం వస్తుంది. రాష్ట్ర జనాభాలో ఏడు శాతం ముస్లింలు ఉన్నారు. కానీ, అసెంబ్లీలో వారి ప్రాతినిధ్యం నానాటికీ తగ్గిపోవటమే దీనికి నిదర్శనం. రాష్ట్రంలో 230 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ 62 మంది ఓబీసీలు, 80 మంది రాజపుత్రులు, బ్రాహ్మణులు, 48 మంది ఎస్టీలు, 34 మంది ఎస్సీలకు పార్టీ టిక్కెట్లు ఇచ్చింది. అయితే కేవలం ఇద్దరు ముస్లింలకు మాత్రమే టికెట్లు ఇచ్చింది. భోపాల్ నార్త్ నుండి అతీఫ్, భోపాల్ సెంట్రల్ నుండి అరిఫ్ మసూద్ టిక్కెట్లు కేటాయించి చేతులు దులుపుకుంది. భోపాల్ నార్త్ స్థానంపై 1998 నుండీ ఎమ్మెల్యే అతీఫ్ అఖ్వీల్ పట్టు బిగించారు. అ యితే అఖ్వీల్ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఇప్పుడు ఆయన కుమారుడు అతీఫ్ బరిలో నిలిచా రు. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఐదుగురు ముస్లింలకు టిక్కెట్లు ఇచ్చింది. 2018లో ఆ సంఖ్య మూడుకు తగ్గింది. ఇప్పుడు మరింత తగ్గిపోయి రెండుకు చేరింది. బీజేపీ విషయానికి వస్తే 2013 ఎన్నికల్లో మాత్రం ఒకే ఒక ముస్లిం అభ్యర్థిని పోటీకి నిలిపింది. 1993, 2008, 2018లో జరిగిన ఎన్ని కల్లోనూ, రేపు నవంబర్‌లో జరిగే ఎన్నికల్లోనూ ఒక్కరంటే ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా ఆ పార్టీ టిక్కెట్ ఇవ్వలేదు.

మధ్యప్రదేశ్‌లో 50 లక్షల మంది ముస్లింలు నివసిస్తున్నారు. 19 జిల్లాల్లో 10 లక్షలకు పైగా ముస్లిం జనాభా ఉంది. ముస్లింల ప్రాతినిధ్యం పడిపోవడానికి ప్రధానంగా రెండు కారణాలు కన్పిస్తున్నాయి. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత ఓ వర్గం ఓటర్లు సంఘటితమయ్యారు. 2002లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన కారణంగా ముస్లిం జనాభా చెల్లాచెదురైపోయింది. ఈ రెండు కారణా ల వల్ల రాష్ట్రంలో ముస్లింల ప్రాతినిధ్యం తగ్గుతూ వస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. ఒకఅధ్యయనం ప్రకారం మధ్యప్రదేశ్‌లో ముస్లింల జనాభా ఏ నాడూ 10శాతం దాటలేదు. పైగా గత 15 సంవత్సరాల్లో అది తగ్గుతూ వస్తోంది. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్




మినహా వేరే పార్టీలేవీ పెద్దగా ప్రభావం చూపేవి కాకపోవడంతో ముస్లింలు ఈ రెండింటి మధ్య నలిగిపోతున్నా రు. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ప్రభావం చూపుతు న్నాయి. దీంతో ముస్లింలు కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా వాటిని ఎంచుకుంటున్నారు. మధ్యప్రదే శ్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలే ప్రధాన పోటీదారులుగా ఉన్నందున ముస్లిం ఓటరుకు ప్రాధాన్యత తగ్గిపోయిందని అలీ విశ్లేషించారు. రాజధాని భోపాల్‌లో 30 శాతం ముస్లింలు నివసిస్తున్నారని, న గరం నుండి ముగ్గురు ముస్లింలు ఎన్నికయ్యే అవకాశం ఉన్నదని, అయినప్పటికీ పార్టీలు వారికి మూడు టిక్కెట్లు ఇవ్వడం లేదని ముస్లిం నేతలు అంటున్నారు. రాష్ట్రంలోని సుమారు 25 నియో జకవర్గాల్లో ముస్లింలు గెలుపోటములను ప్రభావితం చేయగలరు. 1962లో చిట్టచివరిసారిగా శాసనసభకు అత్యధికంగా ఏడుగురు ముస్లింలు (కాంగ్రెస్ నుండి ఆరుగురు, సీపీఐ నుండి ఒకరు) ఎన్నికయ్యారు.

# నేపాల్‌లో భారీ భూకంపం

## - 70 మంది మృతి

కఠ్మండూ, నవంబర్ 4 హిమాలయ దేశం నేపాల్‌లో భారీ భూకంపం సంభవించింది. శుక్రవారం రాత్రి 11.32 గంటలకు భూమి కంపించింది. దీని తీవ్రత 6.4గా నమోదయిందని నేషనల్ ఎర్త్‌క్వేక్ మెజర్‌మెంట్ సెంటర్ తెలిపింది. జాజర్‌కోట్ జిల్లాలోని లామిదండా ప్రాతంలో భూకంప కేంద్రం ఉన్నదని వెల్లడించింది. భూఅంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవిం చాయని పేర్కొంది. నెల రోజుల వ్యవధిలో నేపాల్‌లో భూకంపం రావడం ఇది మూడోసారి. భూకం పం ధాటికి చాలా ఇండ్లు నేలమట్టమయ్యాయి. పలు ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఇప్పటివరకు 70 మంది మరణించారని అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మృతుల్లో జాజర్‌కోట్ జిల్లా కు చెందినవారు 34 మంది ఉండగా, పశ్చిమ రుకుమ్ జిల్లాలో మరో 35 మంది ఉన్నారు. కాగా, మృతుల కుటుంబాలకు నేపాల్ ప్రధాని పుష్ప కమల్ సంతాపం తెలిపారు. దేశంలోని మూడు భద్ర తా సంస్థలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయని, బాధితులను రక్షించేందుకు ప్రయత్నిస్తు న్నాయని చెప్పారు. దైలేఖ్, సల్యాన్, రొల్పా జిల్లాల్లో కూడా పలువురు మృతిచెం దారని, ఆస్తి నష్టం సంభవించిందని చెప్పారు. నేపాల్‌లో గత నెల 3న 6.3 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. మరోవైపు, నేపాల్‌లో సంభవించిన భూకం ప్రభావంతో ఉత్తర భారతదేశంలోనూ ప్రకంపణలు వచ్చా యి. 15 సెకన్లపాటు భూమి కంపించింది. శు క్రవారం రాత్రి 11.32 గంటలకు ఢిల్లీ, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో భూమి కంపించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపిం ది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి పరుగులు తీశారు. రాత్రి టీవీ చూస్తుండగా ఒక్కసారిగా భూకంపం వచ్చిందని నోయిడాకు చెందిన వారు చెప్పారు. మంచంపై పడుకొని ఉండగా అది కదలడం ప్రారంభిందని, సీలింగ్ ఫ్యాన్ కూడా కదలడం గణించానని బీహార్ రాజధాని పాట్నాకు చెందిన ఓ నివాసితుడు చెప్పారు. వెంటనే తాను ఇంట్లోనుంచి బయటకు వచ్చానని చెప్పారు. అసలు ఏం జరుగుతుంతో గుర్తించదానికి కొంత సమయం పట్టిందని ఢిల్లీకి చెందిన ఓ మహిళ అన్నారు.

### అసెంబ్లీ ఎన్నికల్లో మోడీ, షా

## మ్యాజిక్ పనిచేయదా?



న్యూఢిల్లీ, నవంబర్ 4ః తాము మిగతా పార్టీల కంటే భిన్నమనీ, తమ పార్టీకి ఒక సిద్ధాం తం ఉన్నదని బీజేపీ నాయకులు తరచూ చెప్పుకునే మాట. పార్టీలో రాజకీయాలు వ్యక్తుల చుట్టూ తిరగవని వారు అంటుంటారు. అయితే, ప్రస్తుత మోడీ-షా నేతృత్వంలోని పార్టీ అందుకు భిన్నంగా ఉన్నది. పార్టీలో మోడీ, షా లు ఇద్దరే అన్నీ తామైనట్టు వ్యవహరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఈ తీరు మరింత స్పష్టమవుతోంది. రాష్ట్ర స్థాయి నాయకులను కాదనీ.. మోడీ, షాలు ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో ప్రచారాలు, బహిరంగ సభలు పెడుతూ అంతా తామేనన్నట్టు వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. అయితే .. రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మోడీ, షాల ప్రచారాలు ఏ మాత్రమూ పని చేయటం లేదనీ, పలు ఎన్నికల్లో ఇది స్పష్టమైందని తెలుపుతున్నారు. ఇందుకు వారు ఈ ఏడాదిలో ముగిసిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికలను ఉదహరిస్తున్నారు. కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తీవ్ర ప్రజా వ్యతి రేకతను ఎదుర్కొన్నది. ఐదేండ్ల బీజేపీ పాలనపై ఎన్నడూ లేని అసంతృప్తి వ్యక్తమైంది. ఈ తరు ణంలో బీజేపీ తరపున ప్రచార బాధ్యతను తన భుజాలపై వేసుకొని ప్రధాని మోడీ రంగంలోకి దిగా రు. రాష్ట్రమంతా తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఇందుకోసం బీజేపీ తన ఆయుధమైన హిందూ త్వను భారీ స్థాయిలో సైతం వినియోగించింది. 'బజరంగబలి' అంటూ మోడీ హిందూ, ముస్లిం ఓట్ల ను చీల్చే ప్రయత్నాన్నీ చేశారు. అయితే, కర్నాటక ఎన్నికల్లో అవేమీ పని చేయలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీ దారుణ ఓటమిని చవి చూసింది. ప్రతిపక్ష కాంగ్రెస్ చరిత్రను తిరగరాస్తూ భారీ విజయాన్ని అందుకున్నది. కర్నాటక ఎన్నికలు ఆయా రాష్ట్రాల్లోని బీజేపీ శాఖలకు భయాన్ని పుట్టిస్తున్నాయి. మోడీ బొమ్మను పెట్టుకొని ప్రచారం చేసినా.. సాక్షాత్తూ ఆయనే వచ్చి ప్రచారాం చేసినా ఎలాంటి ప్రయోజనమూ ఉండదనీ, పైగా ఇంకా నష్టమే ఎదరయ్యే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 'మోడీ, షా, యోగి.. ఇలా ఎవరు ప్రచారం చేసినా కర్నాటకలో ప్రజలను ఆకర్షించలే కపోయారు. అక్కడ బీజేపీ దారుణ ఓటమిని చూసింది. మోడీ, షా తో పాటు ఇతర కేంద్ర నాయ కుల ప్రచారమూ అంత ప్రయోజనాన్ని చేకూర్చకపోవచ్చు. పైగా.. కేంద్రంలోని మోడీ సర్కారుపై ఉన్న వ్యతిరేకత.. వారి ప్రచారంతో తమపై పడే ప్రమాదం ఉన్నదని ఆయా రాష్ట్రాల శాఖలు భయప డుతున్నాయి' అని రాజకీయ విశ్లేషకులు వివరిస్తున్నారు. మోడీ ఎంతో గొప్పగా చెప్పుకునే డబుల్ ఇంజిన్ సర్కారు ప్రచారం ఏ మాత్రమూ పని చేయదని చెప్తున్నారు.

## దొరికిపోయిన 97 వేల మంది భారతీయులు

వాషింగ్టన్, నవంబర్ 4 2022 అక్టోబర్- 2023 సెప్టెంబర్ కాలంలో అమెరికాలోకి చట్టవి రుద్ధంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన 96,917 మంది భారతీయులు పట్టుబడినట్లు అమెరికా కస్ట మ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్(యూసీబీపీ) తెలిపింది. ఇటీవల అక్రమంగా ప్రవేశించిన భారతీయుల సంఖ్య అయిదు రెట్లు పెరిగిందని పేర్కొంది. 2019- 20లో 19,883 మంది పట్టుబడగా ఈ సంఖ్య 2020-21లో 30,662కు చేరిందని, 2021?22లో 63, 927కు పెరిగిందని వివరించింది. 2022 అక్టోబర్ -2023 సెప్టెంబర్ మధ్యన దొరికిపోయిన వారిలో కెనడా సరిహద్దుల్లో 30,010 మంది, మెక్సికో సరి హద్దుల్లో మరో 41,770 మంది ఉన్నారని తెలిపింది. యువత అత్యధికంగా 84 వేల మంది వరకు ఉన్నట్లు పేర్కొంది.

## వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కంగన పోటీ!



ద్వారక, నవంబర్ 4 త్వరలో తాను రాజకీయ రంగప్రవేశం చేయనున్నట్లు బాలీవుడ్ నటి కంగనా రనౌత్ సంకేతాలు ఇచ్చారు. శుక్రవారం గుజరాత్‌లోని ద్వారకలో శ్రీకృష్ణుడి ఆలయా న్ని ఆమె దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో మీరు పోటీ చేస్తారా అంటూ ఓ విలేకరి అ డిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. శ్రీకృష్ణుడి ఆశీర్వాదం ఉంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తప్ప కుండా పోటీ చేస్తానంటూ ఆమె బదులిచ్చారు.

## మైనంపల్లి హన్మంతరావు ఓ రౌడీ

- మంత్రి మల్లారెడ్డి




హైదరాబాద్: మైనంపల్లి హన్మంతరావు ఓ రౌడీ అంటూ మంత్రి మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఆయన సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మైనంపల్లిని బీఆర్‌ఎస్‌లో గెంటేస్తే కాంగ్రెస్‌లోకి వెళ్లాక పిచ్చోడయ్యాడంటూ మండిపడ్డారు.మైనంపల్లి గెలిచేది లేదు.. చేసేది లేదని విమర్శలు గుప్పించారు."దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగింది. బస్తీ దవాఖానలతో అందరికీ వైద్యం అందుతోంది. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయి. ఐటీ రంగం కూడా ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందింది. కాంగ్రెస్ అంటే ఒక స్కాం.. కేసీఆర్ అంటే అభివృద్ధి. మాయమాటలు చెప్పడమే కాంగ్రెస్ పని.. కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేక పరిశ్రమలు మూత పడ్డాయి. రేవంత్ రెడ్డి ఎంపీగా మల్కాజ్ గిరికి ఏం చేశాడు?. కనీసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి ఏం ఉద్ధరిస్తాడు" అంటూ మల్లారెడ్డి ధ్వజమెత్తారు.

## జహిజ్బుల్లా చీఫ్ తొలిసారి బహిరంగ ప్రసంగం

బీరుట్, నవంబర్ 4ః ఇజ్రాయెల్‌పై 'పవిత్ర యుద్ధం'లో త్యాగాలకు సిద్ధమయ్యామని లెబనాన్‌లో మిలిటెంట్ గ్రూప్‌కు నేతృత్వం వహిస్తున్న హిజ్బుల్లా చీఫ్ సయ్యద్ హసన్ నస్రల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. హమాస్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలై సుమారు నెల రోజులవుతున్న తరుణంలో శుక్రవారం ఆయన తొలిసారి బహిరంగంగా టీవీలో ప్రసంగించారు. అక్టోబర్ 7న ఇజ్రా యెల్‌పై హమాస్ అనూహ్య దాడిని ఆయన సమర్థించారు. హమాస్ ఆపరేషన్ అల్ అక్సా ఫ్లడ్ నిర్ణయం వంద శాతం పాలస్తీనాదే అని తెలిపారు. పాలస్తీనా భూభాగం, పాలస్తీనా ప్రజల కోసమే హమాస్ యుద్ధమని అన్నారు.

## తెలంగాణ బీజేపీలో విచిత్ర పరిస్థితి !

హైదరాబాద్, నవంబర్ 4 ఎన్నికల తేదీ సమీపిస్తున్న వేళ తెలంగాణ బీజేపీలో పరిస్థితి లు అంతకంతకు దిగజారుతున్నాయి. పార్టీ నుంచి ఒక్కొక్కరుగా నేతలు నిష్క్రమి స్తున్నారు. ఏకం గా కమిటీల చైర్మన్లే రాత్రికి రాత్రి పార్టీని వీడటం పార్టీని నవ్వులపాలు చేస్తోంది. ఎన్నికల మేనేజ్ మెంట్‌లో భాగంగా బీజేపీ 14 కమిటీలు వేసింది. వాటిలో మ్యానిఫెస్టో, స్క్రీనింగ్ కమిటీల చైర్మె న్లు, ఎలక్షన్స్ ఇష్యూస్ కమిటీ కన్వీనర్ కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. ప్రభుత్వ విధానాలను ఎత్తిచూపేందుకు వేసిన పోరాటాల కమిటీ చైర్మెన్ విజయశాంతి సొంత పార్టీపైనే బాణాలు ఎక్కుపె డుతున్నారు. నేడో, రేపో ఆమె కూడా హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్టు చర్చ నడుస్తున్నది. ఇతర పార్టీల నేతలను ప్రభావితం చేసేందుకు వేసిన ప్రభావిత కమిటీ చైర్మెన్ కూడా పక్కపార్టీ వైపు చూస్తున్న పరిస్థితి నెలకొంది. పోల్ మేనేజ్‌మెంట్, ఎన్నికల వ్యూహాలు తెలిసిన కీలకమైన కమిటీల చైర్మెన్లంతా కాంగ్రెస్ గూటికి చేరుతుండటం ఇప్పుడు బీజేపీని కలవరపెడుతోంది. అదే సమయం లో పార్టీలో నేతల మధ్య వైరుధ్యాలను తగ్గించడంలో భాగంగా వేసిన సమన్వయ కమిటీ చైర్మెన్ నల్లు ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా వెళ్లిపోయారు. దీంతో నేతల మధ్య సమన్వయమే కొరవ డుతోంది. చైర్మెన్లకు సపోర్టుగా వేసిన కో-కన్వీనర్లు తమ నియోజకవర్గాలకే పరిమితమై పనిచే సుకుంటున్న పరిస్థితి. దీనిని బట్టే ఎన్నికల ముందే బీజేపీ చేతులెత్తేసినట్టు కనిపిస్తోంది. పార్టీ నుంచి ఆయా స్థానాల నుంచి అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి షార్ట్ లిస్టు తయారు చేయడంలో స్క్రీనింగ్ కమిటీది కీలక పాత్ర. అలాంటి ముఖ్యమైన బాధ్యతను బీజేపీ మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి బీజేపీ కట్టబెట్టింది. ఆ పార్టీలో జరుగుతున్న పరిణామాలను చూసి ఆయన అటువైపే చూడలేదు. బీఆర్‌ఎస్‌కు బీజేపీ వంతపాడుతున్నదని ఆరోపిస్తూ ఆ పార్టీనే వీడారు. ఎటూపాలుపోని స్థితిలో కిషన్‌రెడ్డి, మరో ఇద్దరు ముగ్గురు నేతలను పట్టుకుని పని కానిచ్చే శారు. అభ్యర్థుల తుది ఎంపిక జాప్యం కావడానికి ఇదీ ఒక కారణమైందనీ, హడావిడిగా షార్ట్ లిస్టు చేయడంతో అనేక పొరపాట్లు జరిగాయని ఆ పార్టీ కీలక నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. కిషన్‌రెడ్డి, రాజేందర్, సంజరు, లక్ష్మణ్ తమకు నచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చారనే విమర్శ కూడా ఉంది. అయితే, ఆ నేతల మధ్యా భేదాభిప్రాయాలున్న సీట్లను మాత్రం పక్కన బెట్టినట్టు తెలిసింది. ఎస్సీ నియోజకవర్గాల కోఆర్డినేషన్ కమిటీ చైర్మెన్‌గా జితేందర్ రెడ్డి ఉన్నారు. తన కొడుకు గెలుపు కోసం ఆయన పాలమూరు నియోజకవర్గానికే పరిమితమ య్యారు. ఎస్సీ నియోజకవర్గాల్లో ఆ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులే దొరక్కపోవడాన్ని చూస్తేనే ఆ కమిటీ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.


బీజేపీ మ్యానిఫెస్టో రూపకల్పన చైర్మెన్‌గా వివేక్‌ను నియమించారేగానీ ఆయనకు స్వేచ్ఛ ఇవ్వలే దనే విమర్శ ఉంది. అదే సమయంలో బీజేపీ లోపాయికారిగా బీఆర్‌ఎస్‌కు వంత పాడుతుందనే ప్రచారం జోరందుకోవడం, టికెట్ల కేటాయింపులో జరుగుతున్న పరిణామాలను చూసి వివేక్ జీర్ణించు కోలేకపోయారు. రెండు సార్లు రాజకీయంగా తనను నమ్మించి మోసం చేసిన కేసీఆర్ పార్టీని ఓడిం చటమే లక్ష్యంగా ఆయన బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ పార్టీలో ఉంటే తన లక్ష్యం నెరవేరదని గ్రహించి తిరిగి సొంత గూటికే చేరారు.

## చర్చకు దారి తీసిన వసుంధర రాజె వ్యాఖ్యలు



కోటా, నవంబర్ 4 రాజస్థాన్‌లో మరోసారి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పోరాడు తుంటే, అధికారం చేజిక్కించుకోవాలని బీజేపీపా ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీలు విమర్శలు ప్రతివిమర్శలతో ఒక్కసారిగా రాజస్థాన్ రాజకీయాలు వేడెక్కాయి. ఈ నేపథ్యంలో ఎన్ని కల ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీశాయి. తన కుమారుడి ప్రసంగం విన్న తర్వాత ఇక మీదట తను రాజకీ యాల నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని అనిపిస్తోందని వసుంధర రాజే అన్నారు. తన కుమారుడు ఎంపీ దుష్యంత్ సింగ్ గురించి తనకు ఇక బెంగలేదన్నారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించి శుక్రవారం ఝులావర్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె ఈ విధంగా వ్యాఖ్యా నించారు. బీజేపీ ఈ సారి వసంధర రాజేను ఝులావర్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దించింది. ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. ఆమె ప్రసంగానికి ముందు కుమారుడు ఎంపీ దుష్యంత్ సింగ్ ప్రసంగించారు. అనంతరం వసుంధర రాజే మాట్లాడుతూ తన కుమారుడి ప్రసంగం వింటుంటే ఇక తను రిటైర్మెంట్ తీసుకోవాలని అనిపిస్తోందని అన్నారు. తన కుమారుడి పట్ల ప్రజలు ఎంతో ప్రేమ, ఆప్యాయతలు చూపిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశా రు. ప్రజలు తన కుమారుడిని సరైన మార్గంలోనే నడిపిస్తున్నారని అన్నారు. ఇక తన కుమారుడి గురించి చింతించాల్సిన అవసరం లేదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో వసుంధర రాజే పోటీ చేయడంపై గత కొంతకాలంగా ఊహగానాలు నెలకొన్నప్పటికీ బీజేపీ ఆమెను అభ్యర్థిగా ప్రక టించింది. అయితే ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆమెను అధిష్ఠానం ఇంతవరకు ప్రకటించలేదు. దీంతో పార్టీలో ఆమె భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో వసుంధర రాజే ఈ వ్యాఖ్య లు చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వసుంధర రాజే కుమారుడు దుష్యంత్ సింగ్ ఝులావర్-బరన్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 50 ఏళ్ల దుష్యంత్ సింగ్ వరుసగా నాలుగు పర్యాయాలు బీజేపీ ఎంపీగా గెలిచారు.

## రష్యాపై ఆంక్షలు ఈయూ చావుకొచ్చాయా?



మాస్కో, నవంబర్ 4 ఉక్రెయిన్‌పై దాడికి దిగిన రష్యాను లొంగదీయాలని యురోపియన్ యూని యన్ ఇబ్బడి ముబ్బడిగా ఆంక్షలు విధించింది. కానీ చివరకు అవి తాము వేసిన ఉచ్చులో తామే చిక్కుకున్నట్ట యింది. రష్యాపైన విధించిన ఆంక్షల ఫలితంగా యూరోపి యన్ యూనియన్ దేశాలు 1.5 ట్రిలియన్ డాలర్ల (ఒక లక్షా యాభై వేల కోట్లకు సమానం) సంప దను కోల్పోయినట్టు రష్యన్ ఉప విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ గ్రుష్కో శుక్రవారం ప్రకటించారు. రష్యాపట్ల యూరోపియన్ యూనియన్ సమీప భవిష్యత్తులోనూ తన విధానాలను మార్చుకునే సూచనలేవీ కనిపించటం లేదని యూరేసియన్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశం సందర్భంగా పాత్రికే యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2013లో యూరోపియన్ యూనియన్ సభ్యదేశాలు రష్యాతో జరిపిన వాణిజ్యం పరిమాణం 417 బిలియన్ డాలర్లు. ఉక్రెయిన్ సంబంధిత ఆంక్షలు లేనట్టయితే అది వర్తమాన సంవత్సరంలో కనీసం 700 బిలియన్ డాలర్లయి ఉండేది. కానీ 2022వ సంవత్సరంలో యూరోపియన్ యూనియన్‌కు, రష్యాకు మధ్య జరిగిన వాణిజ్యం పరిమాణం కేవలం 200 బిలియన్లు, ఇది 2023లో మరింతగా క్షీణించి 100బిలియన్ల కంటే దిగువకు పడిపోయే అవకాశం ఉంటుందని, వచ్చే సంవత్సరంకల్లా అది 50బిలియన్లకు, ఆ తరువాత అది సున్నాకు పతనమౌతుందని తాను భావిస్తున్నట్టు గ్రుష్కో చెప్పారు. అమెరికాలోని ధరకు మూడు రెట్లు ఎక్కువ చెల్లించి జర్మనీ పారిశ్రామిక రంగం గ్యాస్‌ను కొంటోంది. జర్మన్ పారిశ్రామికవేత్తలు హెచ్చరిస్తున్నా అనేక పరిశ్రమలు మెల్లమెల్లగా అమెరికాకు తరలివెళుతున్నాయి. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక జోక్యం తరువాత యూరోపియన్ యూనియన్ రష్యాపైన 11 ఆంక్షల ప్యాకేజీలను విధించింది. దీనితో వాణిజ్యానికి వేలకువేల ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి. ఇది రష్యాను నష్టపరిచిన దానికంటే ఎంతో ఎక్కువగా యూరోపియన్ యూనియన్‌ను నష్టపరిచాయి.

# పేరుకే సర్వసభ్య సమావేశం.అంతా మా ఇష్టం

కంభం,ప్రకాశం జిల్లా
కంభం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీటీసీ చెగిరెడ్డి. తులసమ్మ అధ్యక్షతన ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 22 శాఖల అధికారులు ఉండగా, కొందరు అధికారులు హాజరు కాలేదు, ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని శాఖల అధికారులు రానందున వారికి నోటీసులు పంపి వివరణ కోరుతామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ నెంబర్ మాట్లాడుతూ, పేరుకే సర్వసభ్య సమావేశం సమస్యలు పరిష్కారం కానీ సర్వసభ్య సమావేశాలు ఎందుకని ప్రభుత్వ అధికారులను అడిగారు, మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహిస్తారు కానీ పరిష్కారాలు మాత్రం జరగవు అలాంటప్పుడు సమావేశాలు ఎందుకు, మళ్లీ సమావేశం వరకు పరిష్కరిస్తామంటారు పరిష్కరించరు షరా మామూలే, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందాన ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులకు రావిపాడు నుంచి ఫోను రాలేదు, కంభం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రజా ప్రతినిధులకు అటెండర్ల ద్వారా ఫోన్లు చేయిస్తారు, కానీ కార్యదర్శి మాత్రం ఫోను చెయ్యరు, కనీసం ఫోన్ చేసే బాధ్యత కార్యదర్శి కి ఉందా లేదా, ప్రజా ప్రతినిధులకు ఆయన ఇచ్చే గౌరవం అటువంటిది. మరింత దౌర్భాగ పరిస్థితుల్లో మేము ఉన్నాము, ప్రజా ప్రతినిధులను



పట్టించుకోకపోతే మీరు ప్రజలను ఏం పట్టించుకుంటార ం,అని ఎంపీటీసీ ఎస్ ఎం డి. రఫీ,ఎంపీటీసీ రామ్మూర్తి, కో ఆప్షన్ మెంబెర్ సయ్యద్.
సలీం అడిగారు, ఎంపీడీవో, ఎమ్మార్వో స్పందించి ఇలా జరగకుండా పంచాయతీ కార్యదర్శుల ద్వారా మీకు ఫోన్ చేయిస్తామని చెప్పారు, ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి రేషను పంపిణీ చేయడం లేదని, మూడు రోజులు మాత్రమే 50 కుటుంబాలకు ఒకచోట నుండే రేషన్ సరఫరా చేస్తున్నారు, ఎన్ని రోజుల వరకు సరఫరా చేయాలి అని అడుగగా తహసీల్దార్ మాట్లాడుతూ, మీరు ఇప్పుడు ఈ సమస్య మా దృష్టికి తెచ్చారు, మేము రేషన్ సరఫరాపై దృష్టి పెట్టి ఇంటింటికి రేషన్ పంపిణీ అయ్యేలా చూస్తాము,ఎంపిటిసి రఫీ మాట్లాడుతూ,రైతు భరోసా కేంద్రం సచివాలయం 2 లో ఉండగా, ఇప్పుడు రైతుభరోసా కేంద్రం సచివాలయం 4 లో తీసుకెళ్లి పెట్టార.కానీ కనీసం ప్రోటోకాల్ పాటించాలసిన అధికారులు పాటించలేదు, ఎంపిటిసి 2 అవసరం లేకుండా కార్యక్రమం నిర్వహించారు,
అని ఎంపీటీసీ వాపోయారు,ఎంపీడిఓ ఆ అధికారి ని అడుగగా అధికారి గతంలో కూడా ఇలాగే జరిగింది. కానీ ఇప్పుడు ఆ శిలాఫలకం మార్చి ఇంకొకటి పెడదాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొత్తపల్లి.జ్యోతి, ప్రజాప్రదినిధులు, ప్రభుత్వాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు గర్జన ర్యాలీని జయప్రదం చేయండి

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు**

కర్నూలు : ఈనెల 7వ తేదీన జరుగు కాంగ్రెస్ రైతు గర్జన ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు గారు తెలియజేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఇన్చార్జిలు మరియు నియోజకవర్గాల కో ఆర్డినేటర్ల సమావేశంలో బాబురావు గారు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమించిన
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారికి మరియు శ్రీమతి సోనియా గాంధీ గారికి ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ గారికి ప్రియాంక గాంధీ గారికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు గారికి సి డబ్ల్యు సి సభ్యులు ఎన్ రఘువీరా రెడ్డి గారికి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి సిడి మయ్యప్పన్ గారికి రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మస్తాన్ వలి గారికి మొదలగు నాయకులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయుచున్నానని ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నందలి 54 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ కర్నూలు, నంద్యాల జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు గారు మరియు జే లక్ష్మీ నరసింహ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు గారు, సిడబ్ల్యుసి సభ్యులు ఎన్ రఘువీరారెడ్డి గారు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి సిడి మయప్పన్ గారు మరియు



రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి గారు కర్నూలు నగరంలో జరుగు కార్యక్రమమునకు విచ్చేయుచున్నందున ముందుగా ఏడవ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక రాజవిహార్ సెంటర్ నందలి అంబేద్కర్ భవన్ నుండి పాదయాత్రగా బయలుదేరి స్థానిక కలెక్టరేట్ వద్ద రైతులకు మద్దతుగా నిరసన తెలియజేసి అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పిస్తారని అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుగుతున్న నూతన అధ్యక్షులు

పదవీ బాధ్యతల కార్యక్రమము అనంతరం కార్యకర్తల సమావేశం జరుగునని కనుక ఈ కార్యక్రమమునకు ఉమ్మడి కర్నూలు జిల్లా నందలి రైతు సోదరులు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని బాబురావు గారు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ మాజీ మంత్రి మూలింటి మారెప్ప ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఆదోని నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్స్ దేవిశెట్టి ప్రకాష్ బీ నీలకంఠప్ప మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నూర్ అహ్మద్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు
పోతుల శేఖర్ ఆలూరు కో ఆర్డినేషన్ మెంబెర్ చిప్పగిరి లక్ష్మి నారాయణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏ కరుణాకర్ బాబు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మారుతీ మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మహిళా సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత డిసిసి ఉపాధాక్ష్యులు ఎన్ చంద్ర శేఖర్ డిసిసి కార్యదర్శులు లాజరస్ ఎజాస్ రియాజ్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖాద్రి కాంగ్రెస్ నాయకులు మున్నా నాగశేషు వశీ భాష అమ్మానుల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సమీవుల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు కె వి లక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు

# 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

కల్లూరు : కర్నూలు నగరంలోని 32వ వార్డ్, ముజఫర్ నగర్ లో డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్ అధ్యక్షతన శనివారం డివైఎఫ్ ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్.హుస్సేన్ భాష జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్.హుస్సేన్ బాషా,నగర అధ్యక్షుడు వి.ధనేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం భారత రాజ్యాంగంలోని ప్రతి పౌరుడికి బ్రతికే హక్కు కోసం అందరికీ విద్యా అందరికీ ఉపాధి ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని కోరుతూ 1980వ సంవత్సరం నవంబర్ 1,2,3తేదీలలో పంజాబ్ రాష్ట్రం లుధియానా నగరంలో డివైఎఫ్ఐని దేశ నలుమూలల నుండి వచ్చిన ఆనాటి యువతి,యువకులు ఏర్పాటు చేశారని తెలిపారు.అప్పటినుండి ఇప్పటివరకు అవిశ్రాంతంగా పోరాడుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ 43సంవత్సరాల కాలంలో భారతదేశంలో ఘనమైన చరిత్రను నిర్మించిందని అన్నారు.నేడు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో నిరుద్యోగాన్ని, పేదరికాన్ని,దళితులు,ఆదివాసీలు, మహిళలు,మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు పెంచారని ఆరోపించారు. దేశంలో యువత అభివృద్ధి చెందాలి అంటే అందరికీ వారి శక్తి సామర్థ్యాలకు తగిన ఉపాధి కల్పించాల్సి ఉంది.కానీ మోడీ ప్రభుత్వం ఇందులో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. యువతకు ఉపాధి కల్పన కేంద్రాలుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను



కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెట్టడం, ఉన్న దేశీయ చిన్న చిన్న పరిశ్రమలు మూతపడేలా చేయడం వల్ల 6కోట్ల ఉద్యోగాలు ఊడిపోయాయని ఆవేదన చెందారు.కేంద్రంలో 10లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న,రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కి అన్యాయం చేసిన,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి సిద్ధమైన,కడపలో ఉక్కు నిర్మాణాన్ని చేయలేమని తెగేసి చెప్పినా,ప్రత్యేక హొదా ఇవ్వము అన్న,మణిపూర్లో మహిళలను అర్ధనగ్నంగా ఊరేగించిన, దళితులు,మై నార్టీలు, మహిళలపై హత్యలు,అత్యాచారాలు,దాడులు పెంచి దుర్మార్గంగా వ్యవహరించిన సరే రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలైన వైయస్సార్సీపి,తెలుగుదేశం,జనసేన మోడీ జపం మానలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను పోరాటంలోకి రాకుండా డ్రగ్స్, మత్తు,వైన్,గంజాయి, అశ్లీలత వైపు మళ్లిస్తున్నారని ఆరోపించారు.ఇలాంటి సందర్భంలో యువతి యువకులందరూ ఐక్యంగా ఉండి పోరాడి,చదువుకు తగ్గ ఉద్యోగం, యువత సామర్థ్యానికి తగ్గ ఉపాధి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అందుకే డివైఎఫ్ఐ అవినీతి అంతం,డ్రగ్స్ అంతం,నిరుద్యోగమంతం,డివైఎఫ్ఐ పంతం నినాదంతో పనిచేస్తుందని తెలిపారు.అత్యంత దుర్మార్గంగా పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడులను ఖండించకుండా ఓటింగ్ కి దూరంగా ఉన్న మోడీ విధానాన్ని తప్పు పట్టారు. న్యాయబద్ధంగా మన దేశం ఎప్పుడు పాలస్తీనా ప్రజలకు అండగా నిలిచిందని, కేవలం ప్రజల మధ్య మత విద్వేషాన్ని రెచ్చగొట్టి లబ్ధి పొందడానికే మోడీ ప్రభుత్వం ఓటింగ్ లో పాల్గొనలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ స్థానిక నాయకులు సికిందర్,అఖిల్, రమేష్,శంకర్రావు,నౌమోన్ భాష,సూరి, శీను,బీసన్న,మాజీ డివైఎఫ్ఐ నాయకులు ని ెహాచ్. సాం ంంబాబా, వి. విజయ్ం కుమార్,కె.సుధాకరప్ప,ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.

# డోన్,ప్యాపిలి మండలాలని వెంటనే కరువు మండలాలుగా ప్రకటించాలి.-సిపిఎం




డోన్ :పట్టణంలోని స్థానిక బేతంచర్ల రోడ్డు సర్కిల్ లో సిపిఎం ఆధ్వర్యంలో డోన్, ప్యాపిలి మండలాల్ని కరువు మండలాలుగా ప్రకటించాలని రాస్తారోకో చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కోయలకొండ నాగరాజు, పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, రైతు సంఘం మండల కార్యదర్శి నాగ మద్దయ్య, మండల కమిటీ సభ్యులు శివరాం, రామాంజనేయులు, నాగన్న, లు మాట్లాడుతూ, నిత్యం కరువుతో అల్లాడే మెట్ట ప్రాంతాలనే కరువు మండలాలుగా ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.మంత్రివర్యులు సకాలంలో వర్షాలు కురవక వేసిన పంటలు చేతికి అందక ఎకరాకు 40,000 నుంచి 60 వేల వరకు పెట్టుబడులు పెట్టి నష్టపోయాము మమ్ములను ఆదుకోండి మహాప్రభో అంటూ రైతులు ఒకపక్క గోడు వెళ్ళబోస్తా ఉంటే, డోను, ప్యాపిలి మండలాలలోని రైతాంగాన్ని ఆదుకోవాల్సిన నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు నిద్రమత్తులో మునిగిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో డోను, ప్యాపిలి మండలాలు లేకపోవడం ఆర్థిక శాఖ మంత్రి గారి నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు అన్నారు.కరువు రక్కసితో కడుపు మంటతో ఉన్న డోను, ప్యాపిలి మండలాల రైతాంగం ఆర్థిక మంత్రిగారి నిద్దర మత్తు వదిలేలా, డోన్, ప్యాపిలి మండలాల రైతన్నలను ఆదుకోవాలని, తక్షణమే రెండు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించక పోతే ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.నోటి కాడికి వచ్చిన పంటలు వర్షాలు లేక ఎండిపోతుంటే మండలాలలోని రైతాంగం వారి వారి పిల్లలను కుటుంబాలను బతికించుకోవడానికి బతుకు జీవుడా అంటూ ఇతర రాష్ట్రాలు హైదరాబాదు, బెంగళూరు, చెన్నై,కేరళ, లాంటి ప్రాంతాలలో రైతులు రోజువారి కూలీలుగా మారి పిల్లలను, ముసలి వాళ్ళను బిక్షటన చేసుకుంటూ పొట్ట నింపుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆయన కుటుంబానికి మూడు పూటలా అన్నం పెట్టడానికి ఇతర రాష్ట్రాలలో ఇంత దుర్భర జీవితం గడుపుతున్నాడు అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి పడమటి ప్రాంత రైతుల మీద ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారు తెలిపారు.ఈ ప్రాంతంలోని చెరువులను నింపామన్న నిబంధనతో డోను, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించకపోవడం సరైనది కాదని, బటన్ నొక్కిన ముఖ్యమంత్రి గారు మీరు బటన్ నొక్కి ఎన్ని రోజులైనా చెరువులకు చెంబుడు నీళ్లు చేరలేదని, కాకి లెక్కలతో కడుపు నింపుకునే ఈ ప్రభుత్వానికి తెలియజేయడం ఏమంటే మీరు చూపిన చెరువుల లిస్టులో ఒకటో, ఆరో ఒక మాదిరి రైతాంగానికి ఉపయోగపడే చెరువులు ఉన్నాయి కానీ, ఎక్కువ శాతం చిన్నపిల్లవాడు మూత్రం పోస్తే చెరువులు ఉన్నాయని అవి కూడా చెరువులేనా అని వారు ప్రశ్నించారు. ఈ ప్రాంత రైతాంగాన్ని ఇంత పెద్ద ఎత్తున మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు రైతాంగం తగిన గుణపాఠం చెబుతారని మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు స్పందించి తక్షణమే డోను ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టి వలసలు నివారించి, పనులు ప్రారంభించి రైతాంగాని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల రాబోవు రోజుల్లో ఈ ప్రాంత రైతాంగాన్ని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అధికారుల కార్యాలయాలను స్తంభింపజేస్తాం, అవసరమైతే జాతీయ రహదారి దిర్బంధం కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం నాయకులు శివరాం, రామాంజనేయులు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ-సంక్షేమం

# అభివృద్ధి బాబు గ్యారెంటీ





డోన్: ప్యాపిలి మండలం కల చెట్ల గ్రామంలో భవిష త్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి పథకాల గురించి వివరిస్తూ అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లో ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తారని తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 రూపాయలు ఇస్తూ దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్ లేని ప్రయాణం, ఆంధ్రప్రదేశ్లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ప్రతినిరుద్యోగికి ఇవ్వగలం నిధి కింద నెలకు 3000 రూపాయలు, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తామని ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంపన్నులు చేస్తామని చెప్పడం జరిగింది.డోన్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళి మోహన్ గౌడ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వల్ల తరతరాలకు తరగని నష్టం జరిగిందని అన్నాడు. జగన్ పాలన వల్ల రాష్ట్రం నాశనమైందని అన్నాడు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి ఉందని ఎదవ చేస్తూ మాట్లాడాడు. బటన్ నొక్కుతూ పోతే రాష్ట్రం అప్పుల పాలు అవుతుందని అభివృద్ధి ఎక్కడ అని అన్నారు. భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమంకు వచ్చిన ప్రజల అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఈ రాఘవేంద్ర ,ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మౌలాలి రెడ్డి,టిడిపి మండల మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య,, డోన్ నియోజకవర్గం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ రామచంద్రుడు ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వి వెంకటరాముడు, ఓబులేసు ,రానా ప్రతాప్, పసుపుల రమేష్ ,పెద్దయ్య ,పరమేశ్ రామాంజనేయులు ,ఎం శ్రీనివాసులు ,దబ్బల రాజేష్ ,రంగాపురం రంగస్వామి, తలారి చిన్న అంజనేయులు ,రాజా ,కే శంకరయ్య ,శివరాజ్ ,సిఎస్ తిమ్మరాజు ,ఎం మల్లికార్జున ,మాదన్న ,మాజీ సర్పంచ్ రామాంజనేయులు, మేకల తిమ్మయ్య ,తలారి రాము, లక్ష్మీనారాయణ, లక్ష్మన్న, రామంజి , జె సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పలు జిల్లాలో మోటార్ సైకల్ దొంగతనాలకు పాల్పడిన ముద్దాయి అరెస్ట్

- - వివిద ప్రాంతాలలో 10 మోటార్ సైకిల్ లు స్వాదీనం.....

- జిల్లా ఎస్పీ Kరఘువీర్ రెడ్డి



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 4. జనవాహిని న్యూస్ :- ఫిర్యాది :- ములా సర్తాజ్ నవాజ్ ా/శీ అమీర్ బాష చాగలమర్రి గ్రామము.ముద్దాయి :- షేక్ దస్తగిరి %ా/శీ% మహబూబ్ బాష తాల్లమపురం గ్రామము, ప్రోద్దుటూర్ మండలము కడప జిల్లా 2023 వ తేదీ సెప్టెంబర్ నెల 15వ తేదీన ఆళ్లగడ్డ టౌన్ బస్ స్టాండ్ ఎదురుగా అపోలో మెడికల్ స్టోర్ ముందర పిర్యాది అయిన ములా సర్తాజ్ నవాజ్ %ా/శీ% అమీర్ బాష చాగలమర్రి గ్రామము మరియు మండలము, అను వ్యక్తి తన మోటార్ సైకిల్ %ాబశ్రీఖితీ-150 ఎశీశితీ ఎఎశ్రీవ చీశీ:ూా 39ాూశ% 3470 ను పార్కింగ్ చేసి వుండగా గుర్తు తెలియని దొంగలు దొంగలించుకొని పోయినారని ఈ విషయంలో అతని పిర్యాదు మేరకు %జతీ చీశీ%. 186/23 గా నమోదు చేసి ఆళ్ళగడ్డ టౌన్ %ా×% దర్యాప్తు చేసినారు.నంద్యాల జిల్లా ఎస్పీ %ఖ%.రఘువీర్ రెడ్డి %ూా% ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ %ఱూ% పర్యవేక్షణ లో రాబడిన సమాచారం మేరకు ఆళ్లగడ్డ వెలుపల గల %ూఎా=% గోడౌన్ దగ్గర ఆళ్లగడ్డ పట్టణ పోలిస్ స్టేషన్ %జ×% రమేష్ బాబు ఆధ్వర్యములో %ఖూదీ% వెంకట రెడ్డి %ా×% తన సిబ్బంది సహాయముతో ముద్దాయి అయిన షేక్ దస్తగిరి %ా/శీ% మహబూబ్ బాష, తాల్లమపురం గ్రామము, ప్రోద్దుటూర్ మండలము కడప జిల్లా అను వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి ఈ కేసులో చోరి కాబడిన %ాబశ్రీఖితీ-150 ఎశీశితీ ఎఎశ్రీవ చీశీ:ూా 39ాూశ% 3470 మరియు 9 మోటార్ సైకిల్ లు కోవెలకుంట్ల, జమ్మలమడుగు, ప్రోద్దుటూర్, మైదుకూర్, కడప లలో దొంగలి%శీ%చినవి, పంచనామా ద్వార స్వాధీన పరుచుకొనడం అయినది. ముద్దాయిని రిమాండ్ నిమిత్తము కోర్టు కు పంపడమయినది.ఈ కేసులో ప్రతిభ కనపరచిన సిబ్బంది %ా×% వెంకట రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు కోటేశ్వర రావు, నాగరాజు కానిస్టేబుళ్లు బాలాజీ నాయక్, మద్దిలేటి, లక్ష్మి నారాయణ మరియు హెూంగార్డ్ ప్రసాదు లను నంద్యాల జిల్లా %ూా% అభినందించారు.

# రెండో రోజు పలువురు అభ్యర్థుల నామినేషన్

- పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు

-పాతబస్తీలో జోరుగా ఎన్నికల ప్రచారం

హైదరాబాద్,నవంబర్4: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్ల సందడి కనిపిస్తోంది. రెండో రోజు కూడా రాష్ట్రవ్యాప్తంగా పలువురు అభ్యర్థులు రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ప్రధాన పార్టీల్లో టికెట్ ఖరారైన అభ్యర్థులతో పాటు ఆశావహులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేస్తున్నారు. తొలిరోజు 94 నామినేషన్లు నమోదు కాగా.. ఇవాళ కూడా పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో స్పీకరం పోచారం శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ వేశారు. 1994 నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం తన పాత అంబాసిడర్ కారులో వెళ్లి.. బాన్సువాడ ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ వేశారు. నామినేషన్‌కి బయలుదేరే ముందు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. 1994 నుంచి ఇప్పటి వరకూ 8 సార్లు పోటీ చేసి 7 సార్లు గెలిచిన పోచారం.. ఈ సారి కూడా గెలుపు తనదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్‌కి చాలా స్థానాల్లో పోటీనే లేదని సర్వేలు చెబుతున్నాయి.. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా పాలేరులో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్ వేశారు. పొంగులేటి తరపున ఆయన సోదరుడు సోదరుడు ప్రసాద్ రెడ్డి.. నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. మంథని కాంగ్రెస్ అభ్యర్థిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు నామినేషన్ దాఖలు చేశారు. మంథని మండలం కన్నాల గ్రామంలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్ వేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు.వికారాబాద్ జిల్లా తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తాండూరు ఆర్డీవో కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ సమర్పించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.చంద్రశేఖర్ రావు.. నామినేషన్ దాఖలు చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థిగా అడ్లూరి లక్ష్మణ్ నామినేషన్ వేశారు. గోషామహల్ బీజేపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే రాజాసింగ్ నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేశారాయన. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ హాజరయ్యారు. తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ పార్టీలు ప్రచారంలో జోరు పెంచాయి. ఇప్పటికే ఆయా పార్టీల అగ్రనేతలు వరుస సభలు, సమావేశాలతో దూకుడు పెంచారు. కుటుంబ సభ్యులు కూడా ప్రచారంలో మేము సైతం అంటున్నారు. ఎంఐఎం నేతలు ప్రచారంలో ఎప్పుడూ ముందుంటారనే చెప్పాలి. ఎన్నికలు ఉన్నా లేకపోయినా నిత్యం జనాల్లోనే ఉంటారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల కష్టాలు తెలుసుకుంటారు. చిన్న చిన్న శుభకార్యాలకు కూడా వెళ్లి ఇంట్లోని కుటుంబ సభ్యుల్లా కలిసిపోతుంటారు. ఇక ఆ పార్టీ అగ్రనేతలు వస్తున్నారంటే కార్యకర్తల్లో జోష్ మామూలుగా ఉండదు.ఇక తెలంగాణ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ 9 స్థానాల్లో పోటీ చేస్తున్నట్టు ప్రకటించింది. దాదాపు అభ్యర్థులను కూడా ఖరారు చేసింది. అయితే రెండు స్థానాల్లో సిట్టింగ్‌లను పక్కనపెట్టి కొత్త వారికి అవకాశం కల్పించింది. అంతే కాకుండా నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ అభ్యర్థిని యాకుత్‌పురాకు మార్చారు. ఆ స్థానంలో కొత్త అభ్యర్థికి అవకాశం ఇచ్చారు. అలాగే బహదూర్‌పురా, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో ఎంఐఎం అభ్యర్థులపై సందిగ్ధత నెలకొంది. ఇంత వరకు ఆ నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో అభ్యర్థి ఎవరా అన్న దానిపై స్థానికులతో పాటు ఎంఐఎం వర్గాల్లోనూ ఉత్కంఠ నెలకొంది. ఎవరిని మారుస్తారు, లేక పాత అభ్యర్థులనే బరిలోకి దించుతారా అన్న సంద్ధిగత నెలకొంది. మిగతా స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన చోట ఎంఐఎం అగ్రనేతలు ప్రచారం కొనసాగిస్తున్నారు. రాత్రి సమయాల్లో మీటింగ్‌లతో దూసుకుపోతున్నారు. అయితే కేవలం అగ్రనేతలే కాకుండా ఇప్పుడు వారి కుమారులు సైతం రంగంలోకి దిగారు. దీంతో కార్యకర్తల్లో మరింత జోష్ పెరిగింది. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కుమారుడు సుల్తాన్ సలావుద్దీన్‌తో పాటు అక్బరుద్దీన్ ఒవైసీ కుమారుడు నూరుద్దీన్ ఒవైసీ తండ్రులతో పాటు ప్రచారంలో పాల్గొన్నారు. పాదయాత్రలు చేస్తూ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారారు. జనాలు సైతం పెద్ద నేతలను పట్టించుకోకుండా వారి కుమారులను కలిసేందుకే మొగ్గు చూపుతున్నారు. వారితో కరచాలనం చేసి సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇది వరకు ఎప్పుడూ ప్రచారంలో కనిపించని అసద్, అక్బరుద్దీన్ కుమారులు ఒక్కసారిగా జనాల్లోకి వచ్చేసరికి ఆ పార్టీ కార్యకర్తలు కూడా ఉత్సాహంగా వారి వెంట అడుగులు వేస్తున్నారు.

# బాణసంచ నిల్వలు, అమ్మకాలపై గట్టి నిఘా

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు..

సీజ్ చేయడంతో పాటు కేసుల నమోదు: కలెక్టర్ ఎస్.డిల్లీరావు.

విజయవాడ,నవంబర్4: బాణసంచ నిల్వలు, అమ్మకాలపై అధికారులు నిరంతరం నిఘా నిర్వహించి.. అక్రమ నిల్వలు, అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు.ఈ నెల 12వ తేదీన దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచ నిల్వలు, అమ్మకాలపై పర్యవేక్షణకు శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు బాణసంచాను కొనుగోలు చేసుకునేందుకు సమగ్ర తనిఖీలు అనంతంరం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాత్కాలిక బాణసంచ విక్రయ దుకాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో జాయింట్ ఇన్‌స్పెక్షన్ బృందాలు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు.విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మాకినేని బసవపున్నయ్య స్టేడియం, లేబర్ కాలనీ గ్రౌండ్‌ల్లో దుకాణాల ఏర్పాటుకు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల నివేదికలకు అనుగుణంగా ప్రాంతాలను గుర్తించాలన్నారు. బాణసంచ విక్రయించేందుకు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందుగానే దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్సు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అనుమతి లేకుండా బాణసంచను నిల్వ ఉంచి, అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గతేడాది జింఖానా మైదానంలో బాణసంచ విక్రయాలు నిర్వహించిన ప్రాంగణంలో భద్రతాపరమైన లోపాల వల్ల అగ్నిప్రమాదం సంభవించి, ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. బాణసంచ విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడంతో పాటు అగ్రిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్రి మాపక అధికారులను ఆదేశించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరక్కుండా ముందుగానే విద్యుత్ అధికారులు తనిఖీలను నిర్వహించాలన్నారు. ఏకసభ్య విచారణ కమిటీ చేసిన 23 సిఫార్సులను కచ్చితంగా పాటించేలా చూడాలని ఆదేశించారు. దుకాణానికి దుకాణానికి మధ్య 3 మీ. దూరం ఉండేవిధంగా చూడటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా చూడాలన్నారు. రెసిడెన్షియల్ ఏరియాకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతివ్వాలని స్పష్టం చేశారు. ఒక క్లస్టర్‌లో 50కి మించి దుకాణాలకు అనుమతివ్వకూడదన్నారు. జన సంచారం లేని సమయంలో మాత్రమే బాణసంచా లోడింగ్, అన్‌లోడింగ్ జరిగేలా చూడాలన్నారు. అనుమతులకు మించి దుకాణం వద్ద అధిక స్టాక్ లేకుండా చూడాలని.. ఈ మొత్తం విషయాలపై దుకాణదారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి దుకాణం వద్ద డ్రమ్ములతో నీరు, నీరు, ఇసుక నింపిన బకెట్లు వంటివి ఉంచేలా చూడాలన్నారు. దుకాణ క్లస్టర్ల వద్ద అగ్నిమాపక, సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, నందిగామ ఆర్‌డీవో పి.సాయిబాబు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, మునిసిపల్, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా నష్టపరిహారం అందుచేత..!




బండిఆత్మకూర్ నవంబర్ 4 జనవాహిని న్యూస్ :- ఇటీవల బండి ఆత్మకూరు మండలంలో చిరుతపులి దాడిలో మృతి చెందిన ఆవులకు అటవీశాఖ తరపున జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ సింగవరం గ్రామానికి చెందిన దాసరి మహాలక్ష్మి మరియు సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య కి అటవిశాఖ తరపున నష్టపరిహారం మంజూరు చేశారు. శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చేతుల మీదుగా బాధితులు దాసరి మహాలక్ష్మి 35000 లు, వెంకటసుబ్బయ్య కి 15000 వేల రూపాయల నష్టపరిహార చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజర్ అధికారి నాసిర్ ఝూ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్రస్థాయి హిందీ ప్రతిభా పరీక్షలలో స్టేట్ 2వ ర్యాంకును సాధించిన బాల అకాడమీ విద్యార్థి..!




నంద్యాల ప్రతినిధి నవంబర్ 4 జనవాహిని న్యూస్ :- ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు ఉమ్మడిగా"మన సంస్కృతి"కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయి తెలుగు ప్రతిభా పరీక్షల పోటీలను గత నెల అక్టోబర్ 11వ తేదీన నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో మా బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎస్.అఫియా రాష్ట్రస్థాయి హిందీ ప్రతిభ పరీక్షలలో స్టేట్ 2వ ర్యాంకును సాధించడం జరిగినది. హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ (హైదరాబాద్) నందు ఈనెల అనగా నవంబర్ 2వ తేదీన తెలంగాణ సారస్వత పరిషత్ అధికారులు బహుమతులు మరియు ప్రశంసా పత్రమును నగదు బహుమతిని ఇవ్వడం జరిగినది. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన తమ పాఠశాల విద్యార్థిని అయిన పాఠశాల కరస్పాండెంట్ ఎం. జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత అభినందించారు.

# శ్రీశైలం నియోజకవర్గానిక చెందిన 44 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 39లక్షల 43వేల విలువగల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి.




నంద్యాల ప్రతినిధి నవంబర్ 4 జనవాహిని న్యూస్ :- శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన 5మండలాల పరిధిలోని 44 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 39లక్షల 43వేల విలువగల చెక్కులను శనివారం నంద్యాల పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అందజేశారు.నియోజకవర్గ ప్రజల తరుపున లబ్ధిదారుల తరుపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించి భరోసాకల్పించారన్నారు. గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ క్రింద 1048 రోగాలకు మాత్రమే చికిత్సలు, ఆపరేషన్లు చేసేవారని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన నాటి నుండి 3600 రోగాలకు ఆరోగ్యశ్రీ పరిదిలో చికిత్సలను అందజేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పరిదిలోకి రాని కొన్ని వ్యాధులకు, ప్రమాధాల భారినపడి చికిత్సలు చేయించుకున్న పేదలకు ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా శ్రీశైలం నియోజకవర్గ ప్రజల తరుపున సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# సంపాదకీయం

## మరోమారు బిఆర్ఎస సెంటిమెంట్ ప్రయోగం

శనివారం 4-11-2023



తెలంగాణ ఎన్నికల వేడి రాజుకుంటున్న కొద్దీ ప్రచారంలో కొత్తకొత్త అంశాలు తెరపైకి వస్తున్నాయి. విమర్శలు హద్దులు దాటుతున్నాయి. మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ దిశగా బిఆర్ఎస్ మెల్లగా అడుగులు వేస్తోంది. తెలంగాణ వ్యతిరేకులంతా ఏకమవుతున్నారన్న వాదన తెరపైకి తెస్తోంది. ఎవరు వ్యతిరేకులో ఎవరు అనుకూలురో చర్చించాలి. ఎన్నికల ప్రచారంలో చర్చలు విపరీత ధోరణికి తీయరాదు. ఈ క్రమంలో అటు కాంగ్రెస్, ఇటు అధికార బిఆర్ఎస్ ప్రచారంలో విమర్శల తీవ్రత పెరుగుతోంది. ప్రధానంగా కాంగ్రెస్ లక్ష్యంగా బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు హద్దులు దాటుతున్నాయి. రాహుల్‌ను ముద్ద పప్పు అంటూ.. రేవంత్‌ను పప్పు అంటూ మంత్రి కెటిఆర్ చేస్తున్న విమర్శలు హద్దులు దాటాయనే చెప్పాలి. ఇకపోతే కాంగ్రెస్, బీజేపీ ముసుగులో తెలంగాణ ద్రోహులందరూ ఒక్కటవుతున్నారని మంత్రి హరీశ్‌రావు తాజాగా ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటైతే భోజనం మానేస్తానన్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్ బీజేపీతో జతకట్టారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్‌తో కలిసిపోతున్నారు. రాష్ట్రంలో ఓట్లు చీలకుండా చేసి, తద్వారా బీఆర్ఎస్‌కు నష్టం కలిగించేలా టీడీపీ పోటీ నుంచి తప్పుకుంది. ఇలా తెలంగాణ ద్రోహులందరూ ఒక్కటై కుట్రలతో మన మీదకు దాడికి వస్తున్నారని హరీష్ రావు తాజా రాజకీయాల నేపథ్యంలో మరోమారు సెంటిమెంట్ ఎత్తుకున్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణ వ్యతిరేకి అని, గతంలో ఆయన తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీతో దాడికి యత్నించారన్నారు. తెలంగాణ వ్యతిరేకులతో రేవంత్‌రెడ్డి దోస్తీ చేశారని, పదవిని త్యాగం చేయకుండా పట్టుకుని వేలాడారని విమర్శించారు. అదే దారిలో బీజేపీ నేత కిషన్‌రెడ్డి నడిచారని, వీరందరి తో మనకు పోటీయా అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ కోసం నిలబడిన నిఖార్సైన కేసీఆర్‌తో తెలంగాణ వ్యతిరేకులు పోటీ పడుతున్నారన్నారు. ఇక కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధి ఆగిపోతుందని నిన్న మొన్నటి వరకు ప్రచారం చేస్తూనే తాజాగా కొత్తగా ఈ పల్లవి అందుకున్నారు. నిజానికి తెలంగాణ ద్రోహులను చేర్చుకున్నదే కెసిఆర్. వారంతా ఆయన మంత్రివర్గంలో ఉన్నారు. ఉద్యమకారులంతా బయట ఉన్నారు. వారికి ఎక్కడా చోటులేదు. ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబాలన్నీ రోడ్డున పడ్డాయి. కెసిఆర్ కుటుంబం మాత్రమే అధికారం అనుభవిస్తోంది. ఇది ముమ్మాటికీ నిజం అంటూ కాంగ్రెస్,బిజెపిలు ఎప్పటినుంచో ఆరోపిస్తున్నాయి. దీనికి ఎలాంటి సమాధానం లేదు. తెలంగాణ ప్రజలంతా తమ కుటుంబమే అంటున్న కెటిఆర్..ఏ ఒక్క కుటుంబాన్ని ఎందుకు దగ్గర రానీయడం లేదో చెప్పాలి. కెసిఆర్ పాలనా కుటుంబంలో వీరే ఎందుకు ఉండాలి. మిగతా వారెందుకు బయట ఉండాలి. వారంతా కెసిఆర్ కుటుంబంలో ఉంటే ఎందుకు ప్రగతి భవన్‌కు దూరంగా ఉండాలో కెటిఆర్ సమాధానం చెప్పాలని బిజెపి నిలదీస్తోంది. తెలంగాణ ఇచ్చినందుకు సోనియాకు, రాహుల్‌కు కృతజ్ఞతలు చెప్పిన కెసిఆర్ ఇప్పుడు వారిని పప్పు అంటూ విమర్శించడం హుందాగా అనిపిస్తుందా ఆలోచించాలి. రాజకీయాల్లో హుందా విమర్శలు ఉండాలి.. ఇకపోతే తెలంగాణలో పాలనకు బ్రాండ్ తామే అన్న విధంగా..కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ ఆగమవుతుందని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. రాష్ట్రంలో పాత కష్టాలు మళ్లీ మొదలవుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోవైపు హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో పడిన కరెంటు, నీటి కష్టాలు, మళ్లీ వస్తాయని హెచ్చరించారు. ఒక్కచాన్స్ అంటూ జనం ముందుకొస్తున్న ఆ పార్టీకి గతంలో 11 సార్లు అవకాశమిస్తే ఏం చేసిందో చెప్పాలంటున్నారు. నిజానికి నిజానిజాలు నిర్భయంగా మాట్లాడుకోవాలి. నిజానికి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అపనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటిని ఎక్కడా చర్చించడం లేదు. పదేళ్లలో తాము చేసిందే గొప్ప అని ప్రచారం చేసుకుంటున్నారు. తాము ఎన్నో ప్రయాసల కోర్చి.. రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, అవినీతికి తావులేని ధరణిని తీసుకొస్తే దాన్ని రద్దు చేసి బంగాళాఖాతంలో పడేస్తామని కాంగ్రెస్ చెబుతోందంటున్నారు. రైతుబంధు దండుగ కాంగ్రెస్ నేతలు అంటున్నారని, ధరణిని తీసివేస్తే రైతుబంధు, రైతుబీమా ఎట్లా వస్తాయన్న ప్రశ్న లేవనెత్తుతున్నారు. పహాణీ నకల్ పేరు మీద మళ్లీ వీఆర్వోలు, ఎమ్మార్వోలు వస్తారని, వసూళ్లు చేస్తారని.. జలగల్లా పట్టి పీడించే దళారుల రాజ్యం ఏర్పడుతుందని ప్రజలను భయాలకు గురిచేస్తున్నారు. రైతుబంధుపై ప్రపంచవ్యాప్తంగా అభినందనలు వచ్చాయని, కేవలం కాంగ్రెస్ నేతలే దుబారా అంటున్నారని కెసిఆర్ విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాతున్నారంటూ వారిపై దుమ్మెత్తి పోస్తున్నారు. నిజానికి రైతుబంధులో విపరీతమైన దోపిడీ జరుగుతోంది. భూస్వాములకు కూడా రైతుబంధ ద్వారా వందల కోట్లు హారతి పట్టి అప్పగిస్తున్నారు. ఈ దుబారా వల్ల గత కొన్నేళ్లుగా వేలకోట్లు భూకామందులకు చేరింది. ఈ నష్టానికి బాధ్యులు ఎవరు. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బును దుబారా చేయడం తగదని ఎందుకు ఆలోచన చేయడం లేదు. కేవలం బీదరైతులను మాత్రం ఆదుకుంటే ఎవరికి అభ్యంతరం ఉండదు. ఇకపోతే ధరణి వల్ల ఎందరికో అన్యాయం జరిగింది. ఈ అన్యాయాలను ప్రశ్నిస్తే ఎందుకు సరిదిద్దుకోరో చెప్పాలి. అంతేగానీ తెలంగాణ వ్యతిరేకులు అంటూ కాంగ్రెస్, బిజెపిలను విమర్శిస్తే ప్రజలు హర్షించరు.

# కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే

- ఉమ్మడి జిల్లాలో పదేళ్లలో జరగని అభివృద్ధి
- తెలంగాణ కోసం కాంగ్రెస్, బిజెపిలు చేసింది శూన్యం
- మంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు



నిజామాబాద్,నవంబర్4 కాంగ్రెస్‌లో ఒకరు రైతుబంధు వద్దంటుంటే మరొకరు 24 గంటల కరెంటు అవసరం లేదంటున్నారని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. ఇలాంటి వారు అధికారంలోకి వస్తే తెలంగాణ కుక్కలు చ ఇంపిన విస్తరి అవుతుందని హెచ్చరించారు. తెలంగాణ కోసం ఏమీ చేయని కాంగ్రెస్, బిజెపిలను నమ్మొద్దన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌లో అన్ని సీట్లు తమవేనని అన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి మరెక్కడా జరగడం లేదన్నారు. దేశంలో 24 గంటల విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎర్రజొన్న రైతుల సమస్యలను కెసిఆర్ మాత్రమే పరిష్కరించారని, ఆనాడు ఈ నాయకులంతా ఎక్కడకు పోయాని మంత్రి ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన అభివృద్ధి అంతా ఈ పదేళ్లలో మాత్రమే జరిగిందని అన్నారు. ఇది జిల్లా ప్రజలకు కూడా తెలుసన్నారు. అందుకే ఎన్నికలకు ముందు ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. అలాగే దళితబందు ఇచ్చి ఆదుకుంటున్నందున దళిత సమాజం ఆలోచించాల్సిన సమయం ఇదేనని అన్నారు. దేశంలోనే దళిత బంధు తెచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. ఏ ఒక్క రాష్ట్రం కూడా బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వ టంలేదని, బీడీ కార్మికుల కష్టాలను చూసి కెసిఆర్ ఆలోచించి.. వారికి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించారని చెప్పారు. ఎన్నికల కోడ్ వల్ల కొద్ది మంది రైతులకు రుణమాఫీ ఆగిపోయిందని, కోడ్ ముగియగానే మళ్లీ అమలు చేస్తామని కెసిఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏం జరిగిందో... కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో ఏంజరిగిందో ప్రజలు అంచనా వేయాలన్నారు. కరెంటు, సాగు నీరు, తాగునీరు సైతం దొరకని పరిస్థితి ఉండేదని.. వాటిని పరిష్కరించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపొందించిన కెసిఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యారెంటీల విషయం పక్కనబెడితే.. 6 నెలల్లో ముఖ్యమంత్రి మారడం, విద్యుత్తు సమస్యలు, మత ఘర్షణలు జరగటం మాత్రం గ్యారెంటీ అని చెప్పారు. గత 45 ఏళ్లలో కాంగ్రెస్ తెలంగాణలో 55 స్థానాలు ఎన్నడూ గెలుపొందలేదని, ఈ ఎన్నికల్లోనూ అదే జరగబోతోందన్నారు.

కాంగ్రెస్ సొంతంగా మ్యాజి క్ ఫిగర్‌ను దాటిన దాఖలాలు చరిత్రలో లేవని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని గ్రహించి చాలా మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కేసీఆర్ మళ్లీ గెలవకపోతే ఇక్కడి అభివృద్ధి ఆగిపోతుందని హెచ్చరించారు. సంపద పెంచాలి.. పేదలకు పంచాలి అనేదే కేసీఆర్ సిద్ధాంతం అని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు సాధించిన బీజేపీకి ఈసారి అది కూడా దక్కదని అన్నారు.

# అన్నిరంగాల్లో నిర్మల్ అభివృద్ధి

-అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం కృషి
-ప్రచారంలో మంత్రి ఇంద్రకరణ్ హామీ

నిర్మల్,నవంబర్4 సీఎం కెసిఆర్ సహకారం వల్ల నిర్మల్ నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని మంత్రి ఇందక్రకరణ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో జనాభా లక్షా 50 వేల వరకు పెరిగిన నేపథ్యంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల్సి ఉందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో వచ్చేది మన ప్రభుత్వమే కాబట్టి తొందరలోనే అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించుకుని ముందుకు సాగుతామని అన్నారు. నియోజకవర్గంలో ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. పలువురిని స్వయంగా కలుస్తూ పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే కోట్లాది రూపాయల ని ధులు మంజూరు చేసిందని చెప్పారు. నిర్మల్‌లో మసీదుల నిర్మాణం కోసం రూ.3.5 కోట్లు ఇచ్చామని, షాదీఖాన కోసం రూ.5 కోట్లు మంజూరు చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మైనారిటీ బంధును అందజేస్తామన్నారు. క్రిస్టియన్లకు రూ.2 కోట్లు ఇచ్చామని తెలిపారు. ఇలా అన్ని వర్గాలకు మేలు చేసేది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇలాగే కొనసాగా లంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలని ఈ సందర్భంగా ప్రజలను ఆయన కోరారు. రాష్ట్రం వచ్చాక నిర్మల్ జిల్లా కేంద్రమైందని, మెడికల్ కాలేజీ వచ్చిందని గుర్తుచేశారు. దీంతో నియోజకవర్గంలోని 50 వేల ఎకరాలకు సాగునీరందుతున్నదని వివరించారు.

# కేసీఆర్ విజన్‌తోనే గ్రామాల్లో సమగ్రాభివృద్ధి

- కేంద్రమే గుర్తించి అవార్డులు ఇస్తోంది
- కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం
- వారి మాయమాటలు నమ్మొద్దు: ఎర్రబెల్లి



జనగామ,నవంబర్4 బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో సీఎం కేసీఆర్ 90 శాతం మేర అభివృద్ధి పనులు చేపట్టారని దీంతో గ్రామాలు స్వయం సమృద్ధి సాధించి అవార్డులు అందుకున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో సమగ్రాభివృద్ధి జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. ఆయా గ్రామాల్లో చేసే అభివృద్ధి పనులను పరిశీలించి కేంద్రం గుర్తించి అవార్డులు ఇవ్వడం చూశామని అన్నారు. కెసిఆర్ వల్ల తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. మరోమారు బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. దేశంలో ఇలా ఎక్కడా జరుగలేదని స్పష్టం చేశారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలను గాలికి వదిలి వేశారని గుర్తు చేశారు. మళ్లీ అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు మాయ మాటలు చెబుతున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలు అన్న ముష్టి కాంగ్రెస్‌ను నమ్ముకుంటారా, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను ఇచ్చే బీఆర్ఎస్‌ను నమ్ముతారా అని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి రైతులు అంటే ఏమాత్రం పట్టింపు లేదని, వడ్లు కొనం అని, రైతులకు ఉచిత పథకాలు దండుగ అని అమిత్‌షా ప్రకటనలు చేయడం అమానుషమని ధ్వజమెత్తారు. అలాంటి పార్టీకి నమ్మొద్దని సూచించారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిపోయిందని, దేశంలో వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని వివరించారు. గొర్రెల పంపిణీ పేద యాదవులకు బతుకును నిలబెట్టిందని, చాలా గొప్ప పథకమని, సీఎం కేసీఆర్ వచ్చినంక భరోసా దొరికిందని చెప్పారు. సీఎం కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమేకాదు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

ముఖ్యంగా ఆదరణ కోల్పోతున్న కుల వృత్తిదారులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కృషి చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణగా ఉద్ఘాటించారు. బీసీ, దళిత బంధు, కల్యాణ లక్ష్మి, గృహలక్ష్మి, మ హిళల ఆరోగ్యం ఇలా.. చెప్పుకుంటూపోతే అనేక పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్‌ను సీఎం చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. సీఎం కేసీఆర్ విజన్ గొప్ప నాయకుడని, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు.

# నేపాల్ భారీ భూకంపం

## 140కి చేరిన మృతుల సంఖ్య.. శిథిలాలు తొలగించే కొద్దీ..

ఖాట్మాండు: నేపాల్ పెను భూకంపం పలువురిని పొట్టనబెట్టుకుంది. వందలాది మంది గాయపడ్డారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కుప్పకూలిన భవనాల శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారు.

ఫలితంగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను కొనసాగుతున్నాయి.

శుక్రవారం రాత్రి సంభవించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. ఇప్పటిదాకా 140 మృతదేహాల్ని వెలికి తీసినట్లు అధికారులు ప్రకటించారు. గాఢనిద్రలో ఉండగా భూకంపం సంభవించడంతో.. ప్రాణాల కోసం పరుగులు తీసేందుకు అవకాశం కూడా లేకపోయింది. రుకమ్, జజర్‌కోట్‌లో ఇళ్లు వందల సంఖ్యలో నేలమట్టం అయ్యాయి. శిథిలాలు తొలగిస్తోన్న కొద్దీ.. మృతదేహాలు బయటపడుతున్నాయి. గాయపడిన వాళ్ల సంఖ్య వందల్లోనే ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. పరిస్థితి ఆధారంగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

**భూకంపం ఎన్ని రకాలు? ఏది అత్యంత ప్రమాదకరం?**

నేపాల్‌లోని వాయువ్య జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 6.4 తీవ్రత నమోదు అయ్యింది. దేశ రాజధాని ఖాట్మాండుకు 400కి.మీల దూరంలో ఉన్న జజర్‌కోట్‌లో భూకంప కేంద్రం గుర్తించినట్లు నేపాల్ జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం తెలిపింది. భూకంప కేంద్రం 11 మైళ్ల లోతులో ఉన్నట్లు గుర్తించింది. రాత్రి దాటాక సంభవించిన భూకంప తీవ్రతకు ఇళ్లు నేలమట్టం అయ్యాయి. పలు ప్రాంతాలతో



కమ్యూనికేషన్ తెగిపోయింది. జనం రాత్రంతా రోడ్లపైనే గడిపారు. పైగా అర్ధరాత్రి కావడంతో తొలుత ప్రమాద తీవ్రత తెలియలేదు. ఉదయం నుంచి సహాయక చర్యలు తీవ్రతరం చేశారు. నేపాల్ ఆర్మీ రంగంలోకి దిగగా.. భూకంప బాధిత ప్రాంతాలల్లో ప్రధాని పుష్ప కమల్ పర్యటించనున్నట్లు సమాచారం. క్షతగ్రాతుల రోదనలతో ఆస్పత్రుల ప్రాంగణాలు మారుమోగుతున్నాయి.

# కాంగ్రెస్ మోసపూరిత హామీలు నమ్మొద్దు

- ప్రజలను మోసం చేసే ఎత్తుగడ
- వారి కుట్రలను తిప్పికొట్టాలల్సిందే: ఎమ్మెల్యే




నిజామాబాద్,నవంబర్4 కాంగ్రెస్‌వన్నీ ఉత్త హామీలేనని, ఎలాగైనా అధికారంలోకి రావాలని ఆచరణ సాధ్యంకాని వాగ్దానాలిచ్చి మోసం చేయాలని చూస్తున్నరని ఎమ్మెల్యే బిగాల గణెశ్ అన్నారు. దమ్ముంటే ముందుగా వారి పాలిత రాష్ట్రాల్లో ఇక్కడి పథకాలు అమలు చేసి చూపించాలని సవాల్ విసి రారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం లేకుంటే, సీఎం కేసీఆర్ సీఎం కాకపోతే ఇంతటి అభివృద్ధి సాధ్యపడేదా.. అని ప్రశ్నించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వచ్చేదా? ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు వచ్చేదా?. రైతు బంద్, రైతు భీమా ఇచ్చేవారా..? ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు సూచించారు. ప్రజల కష్టాలు తెలిసిన ఉద్యమ నేత సీఎం కావడం వల్లే, ప్రజలు అడుగకుండానే వారి అవసరాలకు అనుగుణంగా పథకాలను అందిస్తు న్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పాలించి ఏం చేయలేదని, మళ్లీ గెలిచినా చేసేదేం ఉండదని దుయ్యబట్టారు. తాయిలాల పేరిట మభ్య పెట్టాలని చూస్తున్న ఆ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా.. లేదా.. ఇంకా ఏమైనా ప్రభుత్వం తరపున చేయాల్సి ఉందా.. అన్నది గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రచారానికి వస్తున్న కాంగ్రెస్ నాయకులు అన్నీ అబద్ధాలే మాట్లాడారని, ప్రజలను మోసం చేసేందుకు భారీ స్కెచ్ వేశారని, ఇందుకు వారిచ్చిన హామీలే నిదర్శనమన్నారు. తానొక్కటే ప్రశ్నిస్తున్నానని, దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు నాలుగు ఉన్నాయని, ఇక్కడ ప్రకటించిన హామీలను ఆయా రాష్ట్రాల్లో అమలు చేసి చూపించాలన్నారు. అప్పుడే వారు చెప్పినవన్నీ నమ్ముతామని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కాంగ్రెస్, బీజేపీ నాయకుల కండ్లకు కనిపించడం లేదన్నారు.

# 2023 బిజినెస్

## మైక్రో ఫైనాన్సే దిక్కు!

అమరావతి : దేశ వ్యాప్తంగా సామాన్య ప్రజానీకానికి రుణ అవసరాలు తీర్చుకోవడానికి మైక్రో ఫైనాన్స్ సంస్థలే దిక్కుగా మారుతున్నాయి.బ్యాంకులతోపాటు, ఇతర ఆర్థిక సంస్థల నుండి రుణం పొందడం కష్టంగా మారడంతో పెద్ద సంఖ్యలో ప్రజానీకం ఈ సంస్థల వైపు మొగ్గు చూపుతున్నారు. కార్పొరేట్లకు, పలుకుబడి ఉన్న వ్యక్తులకు అప్పులు ఇవ్వడానికి చూపే ఆసక్తి సాధారణ ప్రజల పట్ల బ్యాంకులు చూపకపోవడం ఈ పరిస్థితికి కారణం. ప్రముఖ ఆర్థిక విశ్లేషణ సంస్థ సా-ధన్ ఈ ఏడాది ద్వితీయ త్రైమాసిక నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా గత ఏడాది తో పోలిస్తేతో ఈ ఏడాది జూన్‌నాటికి 20.98శాతం ఎక్కువగా మైక్రోఫైనాన్స్ వ్యాపారం సాగింది. ప్రస్తుతం 2.41 కోట్ల మైక్రో ఫైనాన్స్ రుణ ఖాతాలు ఉన్నట్లు తేలింది. వీటిద్వారా రూ.3,58,700 కోట్ల రుణం ఉన్నట్లు నిర్ధారించారు.




## ప్రపంచ టాప్ 10 కంపెనీలు ఇవే.

ఖప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కంపెనీల మార్కెట్ క్యాపిటల్ ఆధారంగా వాటి విలువ మారుతుంది. 2023 సంవత్సరానికిగాను సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను బట్టి ప్రపంచంలో టాప్ 10 కంపెనీలను సూచిస్తూ ఫోర్బ్స్ కథనం ప్రచురించింది.కంపెనీల ర్యాంకును అనుసరించి కిందివిధంగా ఉన్నాయి.



1. యాపిల్
సెక్టార్: టెక్నాలజీ
మార్కెట్ క్యాపిటల్: రూ.230 లక్షల కోట్లు.
సీఈఓ: టిమ్‌కుక్
కంపెనీ ప్రారంభం: 1976
ప్రధాన కార్యాలయం: యూఎస్‌ఏ

2. మైక్రోసాఫ్ట్
సెక్టార్: టెక్నాలజీ
మార్కెట్ క్యాపిటల్: రూ.214 లక్షల కోట్లు.
సీఈఓ: సత్యనాదెళ్ల
కంపెనీ ప్రారంభం: 1975
ప్రధాన కార్యాలయం: యూఎస్‌ఏ

3. సౌదీ అరమ్‌కో
సెక్టార్: ఆయిల్ అండ్ గ్యాస్
మార్కెట్ క్యాపిటల్: రూ.177 లక్షల కోట్లు.
సీఈఓ: అమిన్ హెచ్.నజెర్
కంపెనీ ప్రారంభం: 1933
ప్రధాన కార్యాలయం: సౌదీ అరేబియా

4. ఆల్ఫాబెట్(గూగుల్)
సెక్టార్: టెక్నాలజీ
మార్కెట్ క్యాపిటల్: రూ.133 లక్షల కోట్లు.
సీఈఓ: సుందర్ పిచాయ్
కంపెనీ ప్రారంభం: 1998
ప్రధాన కార్యాలయం: యూఎస్‌ఏ

5. అమెజాన్
సెక్టార్: ఈ కామర్స్
మార్కెట్ క్యాపిటల్: రూ.116 లక్షల కోట్లు.
సీఈఓ: యాండీ జెస్సీ
ఫౌండర్: జెఫ్‌బెజోస్
కంపెనీ ప్రారంభం: 1994
ప్రధాన కార్యాలయం: యూఎస్‌ఏ

6. ఎన్‌విడియా
సెక్టార్: టెక్నాలజీ
మార్కెట్ క్యాపిటల్: రూ.83 లక్షల కోట్లు.
సీఈఓ: జెన్సన్ హువాంగ్
కంపెనీ ప్రారంభం: 1993
ప్రధాన కార్యాలయం: యూఎస్‌ఏ

7. మెటా ప్లాట్‌ఫామ్స్(ఫేస్‌బుక్)
సెక్టార్: సోషల్ మీడియా
మార్కెట్ క్యాపిటల్: రూ.65 లక్షల కోట్లు.
సీఈఓ: మార్క్ జూకర్‌బర్గ్
కంపెనీ ప్రారంభం: 2004
ప్రధాన కార్యాలయం: యూఎస్‌ఏ

8. బెర్క్‌షైర్ హాత్‌వే
సెక్టార్: ఇన్వెస్ట్‌మెంట్
మార్కెట్ క్యాపిటల్: రూ.63 లక్షల కోట్లు.
సీఈఓ: వారెన్‌బఫెట్
కంపెనీ ప్రారంభం: 1839
ప్రధాన కార్యాలయం: యూఎస్‌ఏ

9. టెస్లా
సెక్టార్: ఆటోమోటివ్
మార్కెట్ క్యాపిటల్: రూ.57 లక్షల కోట్లు.
సీఈఓ: ఎలాన్‌మస్క్
కంపెనీ ప్రారంభం: 2003
ప్రధాన కార్యాలయం: యూఎస్‌ఏ

10. ఎలి లిల్లి
సెక్టార్: ఫార్మాసూటికల్స్
మార్కెట్ క్యాపిటల్: రూ.45 లక్షల కోట్లు.
సీఈఓ: డేవిడ్ ఏ.రిక్స్
కంపెనీ ప్రారంభం: 1876
ప్రధాన కార్యాలయం: యూఎస్‌ఏ

## టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో సైబర్ దాడుల కలకలం




ప్రముఖ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో కలకలం రేగింది. నవంబర్ 3న అమెరికా ఇన్ఫోసిస్ యూనిట్ 'ఇన్ఫోసిస్ మెక్‌కామిష్ సిస్టమ్స్' (%ఐఎం%)లో సైబర్ దాడి జరిగినట్లు తెలుస్తోంది.

దీంతో సంస్థలోని కొన్ని యాప్స్, కంప్యూటర్లు తీరు సరిగా లేదని తెలిపింది. అయితే, సంస్థలో ఏం జరిగిందనే అంశంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




సమస్యను పరిష్కరించడానికి సైబర్ సెక్యూరిటీ కంపెనీతో కలిసి పనిచేస్తున్నామని, సిస్టమ్‌లు, డేటాపై ఎంతమేరకు ప్రభావం చూపిందనే అంశంపై దర్యాప్తు చేస్తున్న ఇన్ఫోసిస్ వెల్లడించింది.

**సమస్యను పరిష్కరిస్తాం**

'డేటా రక్షణ,సైబర్ సెక్యూరిటీ మాకు అత్యంత ముఖ్యమైనవి. మేము దీన్ని త్వరగా పరిష్కరించడానికి ప్రముఖ సైబర్ సెక్యూరిటీ ఉత్పత్తుల ప్రొవైడర్‌తో కలిసి పని చేస్తున్నాము. సిస్టమ్‌లు, డేటాపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఏర్పడే అవకాశం ఉందనే అంశాన్ని నిర్ధారించేందుకు స్వతంత్ర దర్యాప్తును కూడా ప్రారంభించాము' అని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఇన్ఫోసిస్ పేర్కొంది.

**సోఫియాలో ఇన్ఫోసిస్**

ఇదిలా ఉండగా, ఇన్ఫోసిస్ ఐరోపాలో కొనసాగుతున్న వృద్ధిలో భాగంగా బల్గేరియాలోని సోఫియాలో ఇన్ఫోసిస్ కొత్త కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. త్వదారా 500 మందికి ఉద్యగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పింది. కొత్త ఉద్యోగులను ఆకర్షించేలా రీ-స్కిల్ చేయడానికి, అప్ స్కిల్ చేయడానికి ఇన్ఫోసిస్‌ను అనుమతిస్తుంది అని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, ఈ ఉద్యోగులు ఇన్ఫోసిస్ కంపెనీలో రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఐవోటీ, 5జీ, ఇతర ఐటీ ప్రొడక్ట్‌ల విభాగాల్లో పనిచేయనున్నారు.



## రాణించిన ఆస్ట్రేలియా బ్యాటర్లు..

### ఇంగ్లండ్ టార్గెట్ 287

వన్డే ప్రపంచకప్-2023లో భాగంగా చెన్నై వేదికగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు తలపడతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 286 పరుగులకు ఆలౌటైంది.

ఆరంభంలోనే ఓపెనర్లు డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్ వికెట్లు కోల్పోయిన ఆసీస్‌ను మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ అదుకున్నారు. మూడో వికెట్‌కు వీరిద్దరూ 76 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు.
అనంతరం స్మిత్ ఔటైనప్పటికీ.. లబుషేన్ మాత్రం తన పని తను చేసుకుపోయాడు. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మార్నస్ లబుషేన్(71) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. స్టీవ్ స్మిత్(44), కామెరాన్ గ్రీన్(47) పరుగులతో పర్వాలేదనపించారు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ 4 వికెట్లతో చెలరేగగా.. మార్క్ వుడ్, అదిల్ రషీద్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. వీరితో పాటు లివింగ్‌స్టోన్, విల్లీ చెరో వికెట్ సాధించారు.

## 48 ఏళ్ల వన్డే ప్రపంచకప్ చరిత్రలో..

### ఓ పాకిస్థాన్ బౌలర్ చెత్త రికార్డు ఇదే..





పాకిస్థాన్ స్టార్ పేసర్ షాహీన్ అఫ్రిది ఓ చెత్త రికార్డును నమోదు చేశాడు. వన్డే ప్రపంచకప్ చరిత్రలో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన పాకిస్థాన్ బౌలర్‌గా అతడు రికార్డులకు ఎక్కాడు.
బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో అతడు ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 10 ఓవర్లు వేసిన షాహీన్ ఒక్క వికెట్ కూడా తీయకుండా ఏకంగా 90 పరుగులు ఇచ్చాడు. ఇక ఇదే మ్యాచ్‌లో హరీస్ రవూఫ్ ఓ వికెట్ పడగొట్టి 85 పరుగులు ఇచ్చి ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు.

ఈ మ్యాచ్‌కు ముందు వరకు ఈ చెత్త రికార్డు హసన్ అలీ పేరిట ఉండేది. 2019 వన్డే ప్రపంచకప్‌లో మాంచెస్టర్ వేదికగా భారత్‌తో జరిగిన మ్యాచులో హసన్ అలీ వికెట్ తీసి 84 పరుగులు ఇచ్చాడు. తాజాగా ఈ మ్యాచులో.. హసన్ అలీ రికార్డును మొదటగా హరీస్ రవూఫ్ బ్రేక్ చేయగా ఆఖరి ఓవర్‌ను వేసిన షాహీన్ అఫ్రీది 12 పరుగులు ఇచ్చి ఈ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.


వన్డే ప్రపంచకప్‌లో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన పాకిస్థాన్ బౌలర్లు..షాహీన్ అఫ్రిది - 0/90 - న్యూజిలాండ్ పై బెంగళూరు (ఈరోజు మ్యాచ్‌లో)
హరీస్ రవూఫ్ - 1/85 - న్యూజిలాండ్ పై బెంగళూరు (ఈరోజు మ్యాచ్‌లో)
హసన్ అలీ - 1/84 - భారత్ పై మాంచెస్టర్ 2019
హారిస్ రవూఫ్ - 3/83 - ఆస్ట్రేలియా పై బెంగళూరు 2023వచ్చాడు.. ఒక్క మ్యాచులో రెండు రికార్డులు.. కేన్ మామతో మామూలుగా ఉండదు
కాగా.. గత 24 వన్డేల్లో ఒక్కసారి కూడా వికెట్ తీయకపోవడం షాహీన్ ఆఫ్రిదికి ఇదే తొలిసారి
ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 401 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర సెంచరీ (108బీ 94 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్)శతకంతో చెలరేగాడు. కేన్ విలియమ్సన్ 95, గ్లెన్ ఫిలిప్స్ 41, మార్క్ చాప్మన్ 39, డారిల్ మిచెల్ 29 పరుగులతో రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో మహ్మద్ వాసిం జూనియర్ మూడు వికెట్లు తీశాడు. హసన్ అలీ, హరీస్ రవూఫ్, ఇఫ్తికార్ అహ్మద్ తలా ఓ వికెట్ పడగొట్టారు.

## చరిత్ర సృష్టించిన పాకిస్తాన్ ఓపెనర్..

### వరల్డ్‌కప్ చరిత్రలోనే



పాకిస్తాన్ స్టార్ ఓపెనర్ ఫఖార్ జమాన్ అరుదైన ఘనత సాధించాడు. వన్డే ప్రపంచకప్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన పాకిస్తాన్ ఆటగాడిగా రికార్డులకెక్కాడు. వన్డే ప్రపంచకప్-2023లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో జమాన్ కేవలం 63 బంతుల్లోనే తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. తద్వారా ఈ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఇంతకుముందు ఈ రికార్డు పాకిస్తాన్ మాజీ ఆటగాడు ఇమ్రాన్ నజీర్ పేరిట ఉండేది. 2007 వన్డే వరల్డ్‌కప్‌లో కింగ్‌స్టన్ ఓవెల్ వేదికగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో 95 బంతుల్లో నజీర్ సెంచరీ సాధించాడు. తాజా మ్యాచ్‌తో నజీర్ రికార్డును జమాన్ ?బ్రేక్ చేశాడు.అదే విధంగా వరల్డ్‌కప్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన నజీర్ రికార్డును కూడా జమాన్ బద్దలు కొట్టాడు. జింబాబ్వేతో మ్యాచ్‌లో నజీర్ 8 సిక్స్‌లు బాదాడు. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో 9 సిక్స్‌లు కొట్టిన జమాన్.. నజీర్‌ను అధిగమించాడు.మ్యాచ్‌కు అంతరాయం..
కాగా చెన్నస్వామి స్టేడియం వేదికగా జరుగుతున్న పాకిస్తాన్-న్యూజిలాండ్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. ఆట నిలిచిపోయే సమయానికి పాకిస్తాన్ 21. 3 ఓవర్లలో వికెట్ నష్టానికి 160 పరుగులు చేసింది. క్రీజులో ఫఖార్ జమాన్(106), బాబర్ ఆజం(42) పరుగులతో ఉన్నారు. కాగా అంతకుముందు బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓ?వర్లలో 6 వికెట్ల నష్టానికి 401 పరుగుల భారీ స్కోర్ సాధించింది.కివీస్ బ్యాటర్లలో రచిన్ రవీంద్ర(108) సెంచరీతో చెలరేగగా.. కేన్ విలియమ్సన్(95), గ్లెన్ ఫిలిప్స్(41) పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. పాక్ బౌలర్లలో వసీం మూడు వికెట్లు సాధించగా.. రవూఫ్, ఇఫ్తికర్, హసన్ అలీ ఒక్క వికెట్ సాధించారు.



# గుంటూరు కారం సినిమా

## నుంచి లీకైక మసాలా బిర్యానీ పాట

మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'గుంటూరు కారం' నుండి ఒక పాట లీక్ అయింది. సాంఘీక మాధ్యమంలో ఈ పాటలో ఒక చిన్న బిట్ వైరల్ అవుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం సమకూరుస్తున్నాడు. ఎందుకో ఈ సినిమా మొదలైన దగ్గరనుంచీ వార్తల్లో ఉంటూ వస్తోంది. షూటింగ్ చాలాసార్లు పోస్టుపోన్ అవటం, మధ్యలో కథానాయకురాలి మారటం, తరువాత ఛాయాగ్రహకుడు మారిపోవటం, ఇలా ఈ సినిమా వార్తల్లో ఉంటూ వస్తోంది. మహేష్ బాబు అభిమానులు ఈ సినిమా నుండి ఎప్పుడు మొదటి పాట విడుదలవుతుందా అని ఎదురుచూస్తూ వున్న సమయంలో ఇందులోంచి ఒక పాట లీక్ అవటం, అందులో ఒక బిట్ వైరల్ అవటంతో మళ్ళీ ఈ సినిమా వార్తల్లో నిలిచింది. ఈ సినిమాకి సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) నిర్మాత, శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు కాగా, ఇందులో రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, రావు రమేష్, మురళి శర్మ ఇంకా చాలామంది నటులు వున్నారు. దర్శకుడు త్రివిక్రమ్ పుట్టినరోజు ఈనెల 7వ తేదీన ఈ సినిమా నుండి ఏదైనా ఒకటి విడుదల చెయ్యాలని చిత్ర నిర్వాహకులు అనుకున్నారు, అందులో పాట అయితే బాగుంటుంది అని కూడా అనుకున్నారు. ఇంతలోపే ఇలా లీక్ అవటంతో ఈ పాటనే 7వ తేదీన విడుదల చేయొచ్చు అని కూడా ఒక వార్త నడుస్తోంది.



## అది నకిలీ అరెస్టు ఒక పోస్టుతో కేసు నమోదు

ఉర్ఫీ జావేద్ పరిచయం అక్కర్లేని పేరు. వింత డ్రెస్సులు, విచిత్ర వేషధారణతో నిత్యం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంటుంది. తాజాగా ఈ సోషల్ మీడియా స్టార్ ఓ వీడియో పోస్టు చేసి చిక్కుల్లో పడింది. ఏకంగా ముంబై పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. ఇంతకీ ఆ వీడియో ఏంటంటే..? ఉర్ఫీ జావేద్‌ను పోలీసులు అరెస్ట్ చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. ఓ కేఫ్‌లో ఉర్ఫీని ఇద్దరు మహిళా కానిస్టేబుల్స్ అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకెళ్తున్నట్లు ఉంది. నన్నెందుకు అరెస్ట్ చేస్తున్నారు..? అని ఉర్ఫీ ప్రశ్నించగా.. 'ఇంత చిన్న చిన్న బట్టలు వేసుకుని ఎవరైనా తిరుగుతారా..?' అంటూ పోలీసులు సమాధానమిస్తారు. ఇందుకు సంబంధించిన వీడియో బాగా వైరల్ అయింది. నెటిజన్లు దీనికే అరెస్ట్ చేస్తారా..? అంటూ ఆరా తీయడం మొదలు పెట్టారు. దీనిపై ముంబై పోలీసులు స్పందించడంతో చివరికి వీడియో వెనుక ఉన్న అసలు నిజం బైటపడింది. అది ఫేక్ వీడియో అని తేలింది. అందులో ఉన్న పోలీసులు కూడా ఫేక్ అని స్పష్టమైంది. మరోవైపు ఈ ఘటనకు ముంబై పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఉర్ఫీతోపాటు, వీడియోలో ఉన్న వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేశారు. పబ్లిసిటీ కోసం ఇలా చట్టంతో ఆటలాడటం మంచిదికాదని అన్నారు. ఈ వీడియోలో పోలీస్ యూనిఫాం, సింబల్స్‌ను దుర్వినియోగపరిచినందుకు గానూ వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. వారిపై ఓషివారా పోలీస్ స్టేషన్‌లో ఇండియన్ పీనల్ కోడ్ 171, 419, 500, 34 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.


## హైదరాబాద్‌కు చేరుకున్న

# నూతన దంపతులు



వరుణ్ తేజ్ , లావణ్య త్రిపాఠిలు ఇటలీలో వివాహం చేసుకున్నాక శనివారం హైదరాబాదు చేరుకున్నారు. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి లకి హైదరాబాద్ ఎయిర్ పోర్టులో అభిమానులు పూల వర్షం కురిపించారు. ఈ ఇద్దరితో పాటు మొత్తం మెగా కుటుంబ సభ్యులు అందరూ హైదరాబాదు చేరుకున్నారు.

వీళ్లందరికన్నా ఒకరోజు ముందుగానే పవన్ కళ్యాణ్ హైదరాబాదు చేరుకున్నారు. అలాగే అల్లు అర్జున్ దంపతులు కూడా ముందుగానే వచ్చేసారు. కాగా మిగలిన శనివారం మెగా కుటుంబ సభ్యులు అందరూ హైదరాబాదు చేరుకున్నారు. నటుడు నితిన్, అతని భార్య కూడా వరుణ్ తేజ్, లావణ్యల వివాహానికి హాజరైన సంగతి తెలిసిందే. వాళ్ళు కూడా హైదరాబాదు చేరుకున్నారు. అలాగే చిరంజీవి, నాగబాబు , చిరంజీవి కుమార్తెలు, నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల, అందరూ హైదరాబాదు చేరుకున్నారు. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిలుమణికొండలోని వారి స్వగృహానికి చేరుకున్నారు. నవంబర్ 5వ తేదీన హైదరాబాదులో పరిశ్రమలోని అతిథిల కోసం రెసెప్షన్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.



# ఆ పెళ్లి కొడుకును మీరే వెతికిపెట్టండి

కొన్ని రోజుల క్రితం సైమా 2023 అవార్డుల వేడుకల నుండి ఒక వీడియో వైరల్ అయింది తెలుసు కదా. అందులో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఉత్తమనటి అవార్డును 'సీతారామం'లో నటించిన మృణాల్ ఠాకూర్‌కి బహుకరించారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్, మృణాల్‌ని ఆశీర్వదించారు. ఇంతకు ముందు నేను ఒక హీరోయిన్ (లావణ్య త్రిపాఠి)కి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకొని ఇక్కడే సెటిల్ అయిపో అని ఆశీర్వదిస్తే, ఆ అమ్మాయి మా కుటుంబ సభ్యుడినే చేసుకొని ఇక్కడే సెటిల్ అయిపొయింది. మృణాల్ ఠాకూర్ కి కూడా అలాంటి బ్లెస్సింగ్స్ ఇచ్చారు అల్లు అరవింద్. అప్పట్లో ఆ వీడియో బాగా వైరల్ అయింది. అయితే ఈ బ్లెస్సింగ్ ఒక పుకారులా వ్యాపించి మృణాల్ ఠాకూర్ ఒక తెలుగు అబ్బాయిని పెళ్లి చేసేసుకుంది అనేంత వరకు వెళ్ళింది. ఇంకేముంది, మృణాల్ ని తన బంధువులు, ఆమె టీములో వాళ్ళు, డిజైనర్స్, స్నేహితులు ఇలా అందరూ ఆమెని అడుగుతూ ఉన్నారట. తెలుగు అబ్బాయిని చూసుకున్నావా? మాకు చెప్పలేదు అని. ఇక వాళ్ళకోసం ఇంత ఇన్స్టాగ్రామ్ లో ఒక మెసేజ్ పెట్టేసింది. "నేను ఒక తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకున్నాను అని ఒక పుకారు వచ్చింది. కానీ సారీ నేను చేసుకోలేదు, అదంతా వట్టి పుకారు మాత్రమే. నాకు కేవలం ఆశీర్వాదం మాత్రమే లభించింది. ఈ పుకారు విని సరదాగా నవ్వుకున్నాను. త్వరలో పెళ్లి జరుగుతుంది, మీరే పెళ్ళికొడుకుని వెతికి పెట్టండి, లొకేషన్ కూడా నాకు షేర్ చెయ్యండి," అంటూ ఒక సరదా స్టోరీ పోస్ట్ చేసింది మృణాల్. మృణాల్ ఠాకూర్ కెరీర్ పరంగా ప్రస్తుతం నానితో 'హాయ్ నాన్న' సినిమా ప్రచారం చేస్తోంది. ఈ సినిమా డిసెంబర్ 7న విడుదలకి సిద్ధంగా వుంది. ఈ సినిమా ప్రచారాలు ఎప్పుడో మొదలెట్టేసారు నాని, మృణాల్ ఇద్దరూ ఈ సినిమాని ప్రచారం చేస్తున్నారు. మృణాల్ ఇంకో సినిమా 'ఫ్యామిలీ స్టార్' విజయ్ దేవరకొండతో చేస్తోంది. దానికి పరశురామ్ పెట్ల దర్శకుడు.

## సినిమా తరువాత జరిగే కార్యక్రమాలకు నేను దూరం : అనసూయ

## అలా వచ్చే హీరోయిన్స్ నాకు అవసరం లేదు

అనసూయ భరద్వాజ్ చాలా ప్రాముఖ్యం వున్న వ్యక్తి, యాంకర్‌గా, నటిగా హోస్ట్ గా ఇలా చాలా పేరు సంపాదించింది. అనసూయ ఇప్పుడు వైవిధ్యమైన పాత్రల్లో చాలా సినిమాల్లో మెప్పిస్తోంది. అందులో 'రంగస్థలం'లో రంగమ్మత్తగా చేసిన పాత్ర మంచి పేరు తెచ్చిపెట్టింది. ఇప్పుడు సినిమాల్లో ఎక్కువ బిజీ గా ఉంటూ చాలా సినిమాలు చేస్తోంది. అయితే ఆమెకి మొదట్లో చాలా సినిమాల్లో హీరోయిన్స్ ఛాన్స్ ఎందుకు రాలేదో అనే విషయం కూడా చెప్పింది అనసూయ. ఈ విషయాలని ఒక యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూ లో చెప్పింది అనసూయ. 'అత్తారింటికి దారేది' ఒక పాట కోసం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ చాలామంది చేత అనసూయకి చెప్పించారు. కానీ అనసూయ ఆ సినిమా చెయ్యను అని చెప్పేసింది. అందులో చాలామంది కథానాయికలు వున్నారు, ఆ గుంపులో నేనెందుకు చెయ్యడం అని చెయ్యలేదుట. అప్పట్లో పవన్ కళ్యాణ్ అభిమానులు ఆమెని ట్రోల్ చేశారు కూడా. ఆ తరువాత ఆమె త్రివిక్రమ్ శ్రీనివాస్ కి సారీ చెప్పిందట. ఎందుకంటే అప్పుడు ఆమె ఆ పాట చెయ్యను అనే చెప్పే విధానం తప్పు అని అందుకని సారీ చెప్పాను అని అనింది.

అయితే అప్పట్లో తనకి లౌక్యం తెలియదు అని, మనసులో ఏది అనుకుంటే, ఏది చెప్పాలి అనుకుంటే అది చెప్పేస్తా అని, ఇప్పుడు కొంచెం నేర్చుకున్నాను అని చెప్పింది. అయితే తాను ఏమి చెప్పాలని అనుకున్నానో అది చెప్పేస్తా కానీ, ఇంతకు ముందులా కాకుండా కొంచెం మార్చి చెప్తా అని అనింది. ఏదైనా ఒక ఇష్యూ మీద తాను చెప్పాలనుకున్నది మొహమాటం లేకుండా చెప్తాను అని కూడా చెప్పింది.

అలాగే తనకి హీరోయిన్ ఛాన్సెస్ కూడా ఎందుకు రాలేదు అన్న విషయం కూడా చెప్పింది. సినిమా తరువాత జరిగే కార్యకలాపాలకు నేను వ్యతిరేకం అని, అందుకే రాలేదని చెప్పింది. తాను పార్టీలకు దూరం అని చూపుతో, ఆలా వెళితేనే హీరోయిన్ ఛాన్సెస్ వస్తాయి అని అనుకోని కొన్నిసార్లు ట్రై చేసి వెళ్ళాను కూడా, కానీ అది నాకు నప్పదు అని తెలిసి దూరంగా వున్నా. అలా చాలా హీరోయిన్స్ ఛాన్సెస్ కూడా మిస్ అయ్యాను. కానీ అవన్నీ మిస్ అయ్యానని ఎప్పుడూ బాధపడటం లేదు. ఆ తరువాత నా పని నచ్చితే నన్ను పిలుస్తారు అని అనుకున్నాను, అని చెప్పింది అనసూయ. ఒకవేళ ఆ రకంగా హీరోయిన్ ఛాన్సెస్ వస్తాయి అంటే మాత్రం అవి నాకు అవసరం లేదు అని ఖరాకండిగా చెప్పేసింది అనసూయ. దర్శకుడు సుకుమార్ 'ఆర్య 2' తనకి ఆఫర్ ఇచ్చారని, అయితే అది ఎటువంటి పాత్ర అనేది తనకి తెలియదని చెప్పింది అనసూయ.

